సాక్షి

24|7

కృష్ణా జిల్లా

గురువారం 4-1-2018



ప్లాట్లు.. తూట్లు

■ రాజధాని రైతుల ప్లాట్ల సైజుల్లో భారీ మార్పులు ■ కోరిన విధంగా కాకుండా రైలు పెట్టెల్లా విస్తీర్ణం

■ ప్లాట్ల కేటాయింపులో ప్లేటు ఫిరాయింపు ■ నేటికీ పూర్తికాని లేఅవుట్ల అభివృద్ధి పనులు

'ప్లాట్ల కేటాయింపుల్లో రాజధాని రైతులు వ్యక్తంచేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటాం. ప్లాట్ల సైజులు, పరిమాణాల విషయంలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోం.'

- రైతులతో భేటీ అయిన పలు సందర్భాల్లో సీఆర్డీఏ అధికారులు చెప్పిన మాటలివి.

■ వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ప్లాట్ల కేటాయింపునకు తూట్లు పొడుస్తూ.. పూటకో మాట చెబుతూ సీఆర్డీఏ అధికారులు రైతులను మోసం చేస్తున్నారు. కోరుకున్నట్టే, కోరుకున్న సైజుల్లోనే రాజధాని స్థలాలు ఇస్తామని చెప్పి లేఅవుట్లలో ప్లాట్ల పంపకాన్ని ఇష్టానురీతిన మార్చేశారు.



2లో



8లో

ఇదేమి జన్మభూమి..!

ఫొటో చూసి.. ఇదేదో పాఠశాలలో జరిగిన ప్రత్యేక తరగతులు అనుకోకండి. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, అధికారులు కలిపి ఆడిన నాటకం. నందిగామ పట్టణంలోని మూడో వార్డులో బుధవారం 10 గంటలకు జన్మభూమి ప్రారంభం కాగా, సభకు ఒక్కరు కూడా హాజరుకాలేదు. 11.30 గంటలు గడిచినా ఎవరూ రాకపోవడంతో ఆయా వార్డుల పరిధిలోని పాఠశాలల విద్యార్థులను పిలిపించి సభలో కూర్చోబెట్టారు. విద్యార్థులు పాఠాలు మాని ఆటల్లో తలమునకలు కాగా, అధికారులు తోచింది మాట్లాడి మమ.. అంటూ ముగించారు. జిల్లాలో జన్మభూమి ఎంత గొప్పగా జరుగుతుందోననడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే.



అసలేం జరిగింది?

- చర్చనీయాంశమైన తాంత్రిక పూజలు
- స్తంభించిన దుర్గగుడి కార్యకలాపాలు
- దుర్గగుడి ఈవో బదిలీ అంటూ ప్రచారం
- ఆలయం శుద్ధి చేసేందుకేనని సూర్యకుమారి వివరణ
- పాలకమండలి, ఈవో మధ్య విభేదాలు

2లో



బుక్ ఫెస్టివల్‌లో ఉద్రిక్తత

- ఆంధ్రులను బూతులు తిట్టి ఎలా వచ్చావంటూ స్వైబాబాను అడ్డుకున్న వైనం
- వివాదం రేగడంతో పుస్తకావిష్కరణ రద్దు
- తెలంగాణ, ఆంధ్ర మద్దతుదారుల మధ్య తోపులాట

18లో



శాంతి ర్యాలీ

■ రాజమండ్రి మసీదులో ముస్లిం మత గురువు (మౌజన్) హత్య కేసుపై జ్యుడిషియల్ విచారణ చేపట్టాలని కోరుతూ ముస్లిం సంఘాలు విజయవాడలో బుధవారం శాంతి ర్యాలీ నిర్వహించాయి. బెంజి సర్కిల్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ప్రదర్శనగా వెళ్లిన వారిని పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

7లో

ఎట్టకేలకు కొత్త మండలాల ఏర్పాటు

- నెల రోజుల్లో నాలుగు
- విజయవాడ నగర విస్తరణకు తొలి అడుగు

13లో

విమానాశ్రయంలో రివాల్వర్ కలకలం

- ప్రయాణికుడి బ్యాగ్‌లో కనుగొన్న తనిఖీ సిబ్బంది
- బొమ్మ తుపాకి అని చెప్పిన యువకుడు

18లో..

మదిదోచిన 'మాలిని'

విజయవాడ కల్చరల్: శ్రీవాగ్దేవి కూచిపూడి నృత్యాలయ, నాట్యాచార్యుడు వెంకట్ నృత్య దర్శకత్వంలో బుధవారం గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో ప్రదర్శించిన 'మాలిని' కూచిపూడి నృత్యరూపకం సమ్మోహనంగా సాగింది. కెనడాకు చెందిన సరస్వతి సొసైటీ ఫర్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ సంస్థ ఈ నృత్యరూపకాన్ని ప్రదర్శించింది. మహాభారతం విరాటపర్వంలోని 'కీచక వధ' ఘట్టాన్ని టీవీ ఆత్మ నృత్యరూపకంగా మలిచారు. దర్శకత్వం వేదాంతం వెంకటాచలపతి, సంగీతం జీవీ ప్రభాకర్ అందించారు. పాండవులు జూదంలో పరాజయం పొందడం, అరణ్యవాసం.. అనంతరం విరాటుని కొలువులో మారువేషాలతో అజ్ఞాతవాసం చేయడం, ద్రౌపది మాలిని వేషంలో సుదేష్ణాదేవి కొలువులో చేరడం, కీచకుడి రంగప్రవేశం, కీచకుడు మాలినిని మోహించడం, కీచక వధ అంశంగా ఈ నృత్యరూపకం సాగింది. ద్రౌపదిగా గోమతి, బృహన్నలగా హేమాలి, ధర్మరాజుగా సుహాసిని, సుదేష్ణాదేవిగా విస్మయ, ఉత్తరగా పూజ, భీముడిగా సురేంద్ర, కీచకుడిగా వేదాంతం వెంకటాచలపతి నటించారు. ఈ కార్యక్రమాలను వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ నిర్వాహకుడు సప్పా శివకుమార్ నిర్వహించారు.



'మాలిని' కూచిపూడి నృత్య రూపకంలో కళాకారులు

కూచిపూడి నృత్య వైభవం సప్తసముద్రాలు దాటింది

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూచిపూడి గ్రామంలో పుట్టిన కూచిపూడి నృత్య సంప్రదాయం సప్త సముద్రాలు దాటిందన్నారు. అక్కడ స్థిరపడిన భారతీయులతోపాటు విదేశీయులు సైతం కూచిపూడిని అభ్యసిస్తున్నారని చెప్పారు. నాట్యాచార్యులు వేదాంతం వెంకటాచలపతి మాట్లాడుతూ వేదాంతం సోదరుల స్మృత్యర్థం కూచిపూడి గ్రామంలో ఈనెల 9, 10 తేదీల్లో కూచిపూడి వారసత్వ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీ వామన, 10వ తేదీ మాలిని నృత్య రూపకాల ప్రదర్శన ఉంటుందని, పసుమర్తి రత్తయ్యశర్మకు జీవిత సాఫల్య పురస్కారం అందిస్తున్నట్లు వివరించారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ళ నారాయణరావు, చారిత్రక పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసలేం జరిగింది?

సాక్షి, విజయవాడ: సంప్రదాయాలకు విరుద్ధంగా దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరగడం ఇంద్రకీలాద్రిపై హాట్ టాపిక్‌గా మారింది. దీనికితోడు ఈవో సూర్యకుమారిని బదిలీ చేశారంటూ సమాచారం రావడంతో బుధవారం దీనిపైనే చర్చ జరిగింది. ఈవో సూర్యకుమారి స్థానంలో సింహాచలం ఈవో రామచంద్ర మోహన్ ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకుంటారంటూ జోరుగా ప్రచారం సాగింది. అయితే, బుధవారం రాత్రి వరకూ ఈవోను మార్చుతున్నట్లు ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో అంతా సందిగ్ధంలో పడింది. దీనిపై పూర్తి విచారణ చేయించి, నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని దేవాదాయ శాఖ మంత్రి ప్రకటించడంతో ఏ నిమిషానికి ఏం జరుగుతుందోనన్న ఆందోళన దేవస్థానం వర్గాల్లో నెలకొంది.

మరోసారి బయటపడిన విభేదాలు

దుర్గగుడి పాలకమండలికి, ఈవో సూర్యకుమారికి మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. తాంత్రిక పూజలు జరగడంపై తాము గతనెల 30న పాలకమండలిలో చర్చించినా ఈవో సూర్యకుమారి వేగంగా నిర్ణయం తీసుకోలేదని, అందువల్ల ఆమెను ఈవో పదవి నుంచి తొలగించి విచారణ చేయాలంటూ పాలకమండలి సభ్యులు డిమాండ్ చేశారు. అదే సమయంలో కొంతమంది సభ్యులు దేవస్థానంలో జరుగుతున్న కొన్ని అవినీతి వ్యవహారాలను మీడియా వద్ద ఏకరువు పెట్టారు. సూర్యకుమారి కూడా సాయంత్రం 4 గంటలకు తనను కలిసిన మీడియాతో మాట్లాడేటప్పుడు పాలకమండలి సభ్యులను కలుపుకోలేదు. పాలకమండలి సభ్యులు చేసిన వ్యాఖ్యలకు స్పందించలేదు. తాంత్రిక పూజలు జరిగాయని పాలకమండలి సభ్యులు చెబుతుంటే.. కేవలం శుద్ధిచేసే కార్యక్రమమే జరిగిందంటూ ఈవో సూర్యకుమారి చెప్పారు. వైదిక కమిటీ, ఆలయ అర్చకులతో ఆరోజు సంఘటనపై ఈవో సుదీర్ఘంగా చర్చించారు. అదే సమయంలో దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినేలా ఎవరూ మాట్లాడటం సరికాదంటూ ఈవో సూర్యకుమారి వ్యాఖ్యలు చేశారు. ఆరోజు ఏం జరిగిందనే అంశంపై తాము విచారణ చేయిస్తున్నామని, మొత్తం నివేదికను ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు.

మసకబారుతున్న ఆలయ ప్రతిష్ట

దుర్గగుడిలో ఇటీవల జరుగుతున్న కొన్ని సంఘటనలు దేవాలయ ప్రతిష్టను మసకబార్చేలా ఉన్నాయి. ఇటీవల దేవస్థానంలో ఒక అటెండర్ చంద్రశేఖర్ టికెట్లు రీసైక్లింగ్ చేస్తుండగా అయ్యప్ప భక్తులకు పట్టుబడ్డాడు. చివరకు చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేశారు. అంతకుముందు విజిలెన్స్ నివేదికలోనూ ఏడాది కాలంగా దేవస్థానంపై జరుగుతున్న అవకతవకలను బహిర్గతం చేశారు. ప్రసాదాల తయారీ నుంచి ఇంజినీరింగ్ విభాగం వరకూ జరుగుతున్న అవినీతిని ఈ నివేదికల్లో విజిలెన్స్ అధికారులు ఏకరువు పెట్టారు.

అనురాధకు సావిత్రిబాయి పూలే ఆస్కార్ అవార్డు

చేబ్రోలు (పొన్నూరు): చేబ్రోలు భవిత సెంటర్ ఐఈఆర్ టీచర్ జి.అనురాధకు రాష్ట్రస్థాయి సావిత్రిబాయి పూలే ఆస్కార్ అవార్డు లభించింది. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలానికి చెందిన గాదె అనురాధ భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు రీసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్నారు. వికలాంగ చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి శిక్షణ ఇవ్వటంతో పాటు పలు సేవా కార్యక్రమాలో పాల్గొంటున్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో అనురాధకు మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డును అందజేశారు.

ప్లాట్లు.. తూట్లు

సాక్షి, అమరావతి బ్యూరో: రాజధాని నిర్మాణం నిమిత్తం తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల పరిధిలోని 29 గ్రామాలకు చెందిన రైతుల భూములను భూ సమీకరణలో తీసుకున్నారు. అందుకు బదులుగా.. రైతులకు అభివృద్ధి చేసిన స్థలాలు కేటాయించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల పరిధిలోనే లేఅవుట్లను రూపొందించారు. రైతుల అభీష్టం మేరకు ప్లాట్ల విస్తీర్ణం ఎంత ఉండాలన్నది నిర్ణయించారు. ఆ మేరకు 9.18 (ఎ), 9.18 (బి) దరఖాస్తులు రైతుల నుంచి తీసుకున్నారు. వాటి ఆధారంగా వారికి లాటరీ ద్వారా అధికారులు స్థలాలు కేటాయించారు.

మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా మార్పులు

తమ వాటాకు సరిపడేలా ఎంత విస్తీర్ణం గల స్థలాలు, ఎన్ని కావాలో కోరుకునే అవకాశం రైతులకు ఇచ్చిన సీఆర్డీఏ అధికారులు ఇప్పుడు మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా అంటూ ప్లేటు ఫిరాయించారు. అదేమంటే.. ప్లాన్‌లో రహదారుల ప్రణాళిక, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అనుగుణంగా ప్లాట్లు కేటాయించే ప్రాంతం, ఆకృతిలో మార్పులు ఉంటాయని స్పష్టం చేస్తున్నారు.

ఉదాహరణకు..

నాలుగు ఎకరాల భూమి ఇచ్చిన రైతుకు నివాస ప్రాంతంలో 4వేల గజాల స్థలం వస్తుంది. అది ఒకే స్థలంగా తీసుకోవచ్చు. లేదంటే వెయ్యి గజాల స్థలాలు రెండు, 500 గజాల స్థలాలు రెండు, 250 గజాల స్థలాలు నాలుగు.. ఇలా వేర్వేరు వైశాల్యాలున్నవి తీసుకోవచ్చు. ఆ మేరకు ప్రస్తుతం రాజధానిలో రైతులకు కేటాయించిన ప్లాట్ల విస్తీర్ణం ఉండటం లేదు. ప్లాట్ల విస్తీర్ణం (పొడవు, వెడల్పు)లో భారీ తేడాలు చూపిస్తున్నారు. లేఅవుట్ల అభివృద్ధి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ప్లాట్ల సైజులు మార్చేశారు. రైతులు కోరుకున్న విధంగా మార్కు చేస్తే ప్రణాళిక ప్రకారం రహదారులను ఏర్పాటు చేయలేమని సీఆర్డీఏ అధికారులకు స్పష్టం చేశారు. ఆ తర్వాత సీఆర్డీఏ అధికారుల ఆదేశం మేరకు ప్లాట్ల విస్తీర్ణంలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది.

90శాతానికిపైగా మార్పులు

తుళ్లూరు మండలంలోని తుళ్లూరు, మందడం, శాఖమూరు గ్రామాల్లో రైతులకు కేటాయించిన ప్లాట్ల సైజుల్లో 90 శాతానికిపైగా మార్పులు చోటు చేసుకున్నాయి. చాలా ప్లాట్ల వెడల్పు తగ్గించి పొడవు పెంచి కేటాయిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే.. అంతే అన్న సమాధానం అధికారుల నుంచి వస్తోందని రైతులు వాపోతున్నారు.

ప్లాట్ల అభివృద్ధి ఏమైంది ?

ఐనవోలు(తుళ్లూరురూరల్): రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్లను ఎప్పటికీ అభివృద్ధి చేస్తారంటూ ఐనవోలు రైతులు జన్మభూమిలో అధికారులను నిలదీశారు. తుళ్లూరు మండలం ఐనవోలులో జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ శాఖ కమిషనర్ పి.లక్ష్మీనరసింహ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్లాట్లు ఇచ్చి దాదాపు సంవత్సరం కావస్తున్న ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్లాట్లు ఇచ్చిన నెల రోజుల్లో అభివృద్ధి చేస్తామని చెప్పిన నాయకులు ఏమయ్యారని ప్రశ్నించారు. నిర్మాణ సంస్థల లారీల వేగానికి భూమిలో ఉన్న తాగునీటి పైపు లైన్లు పగిలిపోయాయని వాపోయారు. తాగునీటి పైపులైన్ విషయంలో నిర్మాణ సంస్థ , ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను వివరణ ఇవ్వాలని లక్ష్మీనరసింహ ఆదేశించారు. అనంతరం ప్లాట్ల సమస్యను సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్ సునీతను వివరణ కోరారు. పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ, పంచాయితీ రాజ్ శాఖ, వెలుగు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న రైతులు

దుర్గగుడిలో తాంత్రిక పూజలు అవాస్తవం

విశ్వనాథపల్లికి చెందిన అర్చకుడు పార్థసారథి



మాట్లాడుతున్న పార్థసారథి

కోడూరు (అవనిగడ్డ): విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజలు నిర్వహించారంటూ చేస్తున్న ప్రచారం అవాస్తవమని, కేవలం అమ్మవారి అలంకారం కోసమే గర్భాలయంలోకి వెళ్లినట్లు విశ్వనాథపల్లికి చెందిన శ్రీ కాశీవిశ్వేశ్వర దేవాలయ ప్రధాన అర్చకుడు ఘంటసాల పార్థసారథి తెలిపారు. తాంత్రిక పూజల్లో తాను పాల్గొన్నట్లు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. బుధవారమిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. దుర్గగుడి అర్చకుడు బద్రీనాథ్‌బాబు తనకు అన్నయ్య (పెద్దమ్మ కుమారుడు) అవుతారని చెప్పారు. ప్రత్యేక పర్వదినాల్లో అమ్మవారికి చేసే అలంకారాల కోసం తనను సహాయకుడిగా తీసుకెళుతుంటారని వివరించారు. రాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసేందుకు డిసెంబర్ 26న రాత్రి 9.30 గంటల సమయంలో బద్రీనాథ్‌బాబుతో పాటు మరో పెదనాన్న కుమారుడు సృజన్‌తో కలిసి దేవాలయంలోకి వెళ్లినట్లు వెల్లడించారు. గతంలో కూడా అమ్మవారికి గాజుల అలంకరణ చేసేందుకు ఆలయంలోకి వెళ్లినట్లు తెలిపారు.

గమనిక:
సోనోవిజన్, కళానికేతన్, బిగ్‌సి, కో-స్పాన్సర్స్ మరియు ఈపేజీలో ప్రచురించిన షోరూమ్‌లలో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి

సాక్షి పండుగ సంబరాలు
11వ రోజు డ్రా విజేతలు
వేదిక: సంతోష్ ఆటోమోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ యం.జి.రోడ్, కానూరు, విజయవాడ.

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	065777	యం. ఆదిశేషు	కళానికేతన్
మొదటి కన్సులేషన్	020168	కె. అజయ్‌కుమార్	దారాస్ మొబైల్
రెండవ కన్సులేషన్	078238	సుధ	కళానికేతన్
మూడవ కన్సులేషన్	072893	నరేంద్ర	సంతోష్ ఆటో మోటార్స్
నాల్గొవ కన్సులేషన్	068704	డి. శ్రీనివాసరావు	లక్ష్మీవైభవ్
ఐదవ కన్సులేషన్	020176	కె. నాగబాబు	దారాస్ మొబైల్

సాక్షి పండుగ సంబరాలు
(ది. 04-01-2018)
12వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు
వేదిక సోనోవిజన్ గుడివాడ

సాక్షి పండుగ సంబరాల ప్రకటనల కొరకు సంప్రదించండి
9912225442
9010201610

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : బి.శ్యామలరాజు - 9010855504 ; కలిదిండి : ఇస్రాయెల్ - 9849970637
ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



నీటి విడుదలకు సహకరించండి

ముదినేపల్లిరూరల్: నియోజకవర్గంలోని ఆరుతడిపంటలను కాపాడేందుకు సాగునీరు విడుదల చేయాలని ముదినేపల్లి డీసీ చైర్మన్ ఎర్నేని లక్ష్మణ ప్రసాద్ నీటి పారుదల శాఖ అధికారులను కోరారు. బుధవారం ముదినేపల్లిడీసీ పరిధిలోని నీటిసంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, ఏఈలతో సమావేశాన్ని నిర్వహించారు. సకాలంలో నీటిని విడుదల చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరమన్నారు.నీటిపారుదల శాఖ ఈఈ వేణుగోపాల్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ లోపు నీరు విడుదల చేసేందుకు కృషి చేస్తామన్నారు. వేసవిలో నీటిసంఘాల పరిధిలో చేపట్టబోయే కాల్వల అభివృద్ధి పనుల గురించి డీసీ వైస్ చైర్మన్ బోయిడి సురేష్‌బాబు వివరించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు తయారు చేసి పంపాలని ఈఈ కోరారు.డీఈ గణపతి, ఏఈలుసత్యనారాయణ,రామకృష్ణపాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ముదినేపల్లిరూరల్ : మండల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని గుడివాడ రూరల్ సీఐ జి.శ్రీనివాస్ చెప్పారు. ముదినేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి రేడియం స్టిక్కరింగ్ డ్రమ్స్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.స్థానిక పోలీస్ స్టేషన్లో సిద్ధంగా ఉన్న డ్రమ్ములను సీఐ బుధవారం పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. సీఐ మాట్లాడుతూ వైకూడలి, గురజ రోడ్డు, సింగరాయపాలెం సెంటర్, పెదపాలపర్రు మలుపు వద్ద ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే జయంత్యుత్సవాలు

పులపర్రు(మండవల్లి): మండలంలోని పులపర్రు ఎంపీయూపీ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు.మహిళా విద్యాభివృద్ధికి విశిష్ట సేవలందించిన సావిత్రిబాయిపూలే గురించి ప్రధానోపాధ్యాకుడు ఎస్.మురళీధర్ విద్యార్థులకు వివరించారు.

వెండితెర తెలుగు/హిందీ

కైకలూరు
విజయలక్ష్మి : ఎమ్‌సీఏ
మాగంటి : హలో!
ముదినేపల్లి:
పూర్ణిమా థియేటర్ : హలో!



చెరువుల విస్తీర్ణం పెంపు కలేనా?

- తాగునీటికోసం సతమతమవుతున్న గ్రామాలు
- పెరిగిన జనాభాకు సరిపడని చెరువుల నీరు
- పెద్ద తలనొప్పిగా మారిన స్థల సేకరణ
- చేపల చెరువులతో భూగర్భ జలాలు కలుషితం

కైకలూరు : జనాభా నానాటికి పెరుగుతున్న గ్రామీణ ప్రాంతాల్లో అందుకు తగ్గట్టుగా తాగునీటి చెరువుల విస్తీర్ణం పెరగడం లేదు. నీటి నిల్వ సామర్థ్యం తగ్గడంతో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. నీటి సరఫరాకు కీలకమైన తాగునీటి చెరువులు మరమ్మతులకు నోచుకోవడం లేదు.

జిల్లా శివారు కైకలూరు నియోజకవర్గంలో మొత్తం 109 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామాల్లో కాల్వల ద్వారా వచ్చే నీటిని నిల్వ చేసుకోవడానికి 123 తాగునీటి చెరువులున్నాయి. వాటికి సంబంధించి 140 రక్షిత నీటి సరఫరా ట్యాంకులను నిర్మించారు. సాధారణంగా ఆర్‌డబ్ల్యూఎస్ లెక్కల ప్రకారం ప్రతి 300 మంది జనాభాకు సుమారుగా ఎకరం విస్తీర్ణం కలిగిన తాగునీటి చెరువు అవసరమవుతోంది.

తాగునీటి చెరువులపై శ్రద్ధ ఏది?

పెరిగిన జనాభాకు అనుగుణంగా చెరువుల విస్తీర్ణం పెంచడంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. ఉదాహరణకు కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామపంచాయతీ పరిధిలో పూర్వం 3000 జనాభా ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 10,000లకు చేరింది. కేవలం 5 ఎకరాల చెరువు మాత్రమే ఉంది. కైకలూరు మండలంలో అతి చిన్న తాగునీటి చెరువు గోనెపాడు గ్రామంలో ఉంది. ఇక్కడ 4600 మంది జనాభాకు కేవలం రెండున్నర ఎకరాల చెరువు ఉంది. అదే విధంగా మేజరు పంచాయతీ ఆటపాకలో జనాభా 5,460 మంది ఉన్నారు. ఇక్కడ 8 ఎకరాల చెరువు ఉంది. మండవల్లి మండలం చావలిపాడు గ్రామ జనాభా 2500 మంది. పూర్వం కేవలం 1000 మంది ఉండేవారు. జనాభా పెరిగినా 2 ఎకరాల తాగునీటి చెరువు మాత్రమే ఉంది.



కైకలూరు మండలం గోనెపాడులో విస్తీర్ణం పెంచాల్సిన తాగునీటి చెరువు

నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన కై కలూరులో రాజీవ్ జలాశయం వద్ద 36 ఎకరాల్లో రెండు తాగునీటి చెరువులను కొనుగోలు చేయడంతో సమస్యను పరిష్కరించగలిగారు. రామవరం, గోనెపాడు వంటి గ్రామాల్లో తాగునీటి చెరువుల విస్తీర్ణం పెంచుకునే అవకాశం ఉన్నప్పటికీ స్థల సేకరణ కష్టతరమవుతోంది.

చేపల చెరువులతో కాలుష్యం

కైకలూరు నియోజకవర్గంలో మండలాలు :	4
గ్రామపంచాయతీలు	109
తాగునీటి చెరువులు :	123
రక్షిత నీటి పథకాలు :	140
నియోజకవర్గ జనాభా :	2.40 లక్షలు

నియోజకవర్గంలో చేపల చెరువుల విస్తీర్ణం రోజురోజుకు పెరుగుతుంది. గ్రామాల్లో వరిసాగు జాడలు కనుమరుగవుతున్నాయి. ఆక్వా రంగంవైపు రైతులు మారడంతో గ్రామాల్లో చేపల, రొయ్యల చెరువులు పెరిగాయి. చెరువుల్లో రసాయనాలు వాడకం పెరగడంతో భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. తాగునీటి చెరువుల దగ్గరలో చేపల చెరువులు తవ్వితే అ ప్రాంతంలోని మిగిలిన చెరువుల నీరు కలుషితమవుతోంది. ఇదే కారణంతో అనేక తాగునీటి చెరువుల్లో నీరు కలుషితమవుతోంది. అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రామవరం దాహార్తి తీర్చండి



మా గ్రామంలో 2000 మంది జనాభా ఉన్నారు. కేవలం 3.50 ఎకరాల విస్తీర్ణంలో మంచినీటి చెరువు ఉంది. సమీపంలో ఓ రైతు తన చెరువును అందిస్తే 5 ఎకరాల ఏక చెరువుగా ఉంటుంది. ఆ రైతుకు మరో ప్రాంతంలో స్థలం కేటాయిస్తే చెరువు అందిస్తామన్నారు. ఇదే విషయాన్ని ప్రజాప్రతినిధులకు అనేక పర్యాయాలు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా చెరువు విస్తీర్ణాన్ని పెంచాలి.

– బి.వి.వి.ప్రసాద్, పంచాయతీ వార్డు సభ్యుడు, రామవరం

బోరు బావుల సంఖ్య పెంచుతాం



గ్రామాల్లో నీటి అవసరాలు తీర్చడానికి బోరు బావుల సంఖ్యను పెంచుతున్నాం. చెరువుల విస్తీర్ణానికి స్థలాల కొరత ఉంది. ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటి స్థలాల సేకరణకే ఇబ్బందిగా ఉంది. రక్షిత నీటి సరఫరా ట్యాంకులను ఎక్కువగా ఏర్పాటు చేస్తాం. గ్రామాల్లో స్థల సేకరణ జరిగితే పెద్ద చెరువుగా మార్పు చేసుకునే అవకాశం ఉంది.

–విక్టర్, డీఎల్‌పీవో, గుడివాడ

చదువుల తల్లి సావిత్రిబాయి



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీసీ నాయకులు



ఉపాధ్యాయినులను సత్కరిస్తున్న ఏపీటీఎఫ్ నేతలు

కైకలూరు : మహిళలకు అక్షరాన్ని, హక్కులను అందించిన చదువుల తల్లి సావిత్రిభాయి పూలే అని కై కలూరు నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ ఆధ్యక్షుడు గంగునేని వరప్రసాద్ అన్నారు. సావిత్రిభాయి జయంతి ఎంపీడీవో కార్యాలయం సమీపంలో బుధవారం బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఆమె చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అధ్యక్షుడు వరప్రసాద్ మాట్లాడుతూ ప్లేగు వ్యాధి సోకిన రోగులకు సేవ చేస్తూ, అదే వ్యాధికి గురై ఆమె మరణించారన్నారు. నేడు మహిళలు ఐపీఎస్, ఐఏఎస్, న్యాయమూర్తులుగా సమాజానికి సేవలు అందిస్తున్నారంటే అందుకు సావిత్రిభాయి పూలే ఆదర్శమన్నారు.సంఘం నాయకులు బలే చిరంజీవి, మోదుగుమూడి లక్ష్మయ్య, వడ్లమన్నాటి పాండురంగారావు, సైదు తిరుమల నాగేశ్వరరావు, గుమ్మా రాము, ఆరేపల్లి దాసు, రాగాల ఉదయకుమార్, జంగం కోటేశ్వరరావు హాజరయ్యారు.

మహిళా విద్యకు దిక్సూచి

ముదినేపల్లిరూరల్: దేశంలో మహిళా విద్యకు

ఘనంగా జయంత్యుత్సవాలు

సావిత్రిబాయి పూలే తొలి మార్గదర్శకురాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బేతాళ రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని వడాలి జెడ్పీహైస్కూల్లో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయదినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బి.ఎస్. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 19శతాబ్దంలో మహిళలు అన్నిరంగాల్లో వెనుకబడి ఉండడానికి అవిద్యే ప్రధాన కారణమని పూలే దంపతులు గుర్తించారన్నారు. మహిళా విద్యకోసం ప్రత్యేక పాఠశాలలు నిర్వహించిన ఘనత సావిత్రి పూలేకు దక్కుతుందన్నారు. ఎంఈవో బొడ్డు శ్రీనివాసరావు,మాజీ ఎంఈవో సి.హెచ్.నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయినులు వి.శారదాదేవి, ఎ.అనురాధను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. సంఘనేతలు హరికృష్ణ, చక్రధర్, శ్రీనివాసరావు, దేవకరుణమ్మ పాల్గొన్నారు.

రాక్షసపాలన అంతం చేద్దాం

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డీఎన్నార్



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎన్నార్

ముదినేపల్లిరూరల్ : అవినీతి, అకృత్యాలు, దాడులతో దద్దరిలుతున్న రాష్ట్రంలోని టీడీపీ రాక్షసపాలన అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని శ్రీహరిపురంలో పార్టీ మండల కన్వీనర్ బడుగు భాస్కరరావు, గ్రామకన్వీనర్ పరసా ఏసురాజు ఆధ్వర్యంలో రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమం బుధవారం జరిగింది. గతంలోఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి సహా ఇతర మంత్రులు, టీడీపీ నేతలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అవినీతిలో మునిగి తేలుతున్నారన్నారు. దళితులపై నిరంతరం దాడులు,అకృత్యాలు కొనసాగిస్తూ వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రధానమైన వ్యవసాయరంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ రైతులను అష్టకష్టాల పాల్జేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ పేరుతో ఓట్లను కొల్లగొట్టి గద్దెనెక్కిన టీడీపీ నేడు రైతులను దారుణంగా వంచన చేసిందన్నారు. సాగునీరందించలేక, పంటలకు గిట్టుబాటు ధరల కల్పించలేక రైతులను నష్టాల ఊబిలోకి నెట్టివేసిందన్నారు. దివంగతముఖ్యమంత్రి, మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో రైతే రాజుకాగా నేడు యాచించే పరిస్థితికి దిగజారడం శోచనీయమన్నారు.రైతులు,మహిళలు, దళితుల కష్టాలు ప్రత్యక్షంగా చూస్తున్న పార్టీ అధినేత జగన్ చలించిపోయి నవరత్నాలు ప్రకటించారన్నారు. వీటిని అమలు చేయాలంటే అన్నివర్గాల ప్రజలు ఏకతాటిపై నడిచి టీడీపీ పాలన తుదముట్టించడమే ఏకైక మార్గమన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిమ్మగడ్డభిక్షాలు మాట్లాడుతూ పోలీసుల పహారాలో సభలు నిర్వహించే దుస్థితికి ప్రభుత్వం దిగజారడం పాలన అసమర్థతకు నిదర్శనమన్నారు. గ్రామస్తులు పలు సమస్యలను డీఎన్నార్, నేతల దృష్టికి తెచ్చి పరిష్కారానికి సహకరించాలని కోరారు. పార్టీ వివిధ విభాగాల జిల్లా కార్యదర్శులు జాస్తి బాబూ రాజేంద్రప్రసాద్, కరేటి గోవిందరాజులు, బేతపూడి వెంకటరమణ, మరీదు నాగయ్య, నౌడు సాంబశివరావు, దాసరి శ్రీనివాసరావు, ఎండూరి సుబ్రహ్మణ్యం, బండి నాగరాజు, గౌస్‌బేగ్, పెద్ది నాగేశ్వరరావు, నర్రావెంకటే శ్వరరావు, గణేషుల సురేష్, వేమూరి రాజేష్, బోను సుజాత, గణేషుల చంద్రశేఖర్, తమ్మన నాగరాజు, పెరుమాళ్ళ సత్యనారాయణరెడ్డి, శొంఠి శివయ్య పాల్గొన్నారు.

వివేకానందుని జీవితం ఆదర్శం



కైకలూరు : యువత స్వామి వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కైకలూరు టౌన్ ఎస్ఐ ఎ.గణేష్‌కుమార్ చెప్పారు. 12వ తేదీ వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్థానిక హైస్కూల్ విద్యార్థులు 50 మందికి 'వివేకానందుని జీవిత చరిత్ర' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వం పోటీలను బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హైస్కూల్, డిగ్రీ కాలేజీల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు జయంతి రోజున బహుమతుల ప్రదానం చేస్తామని తెలిపారు. స్కూల్ హెచ్ఎం విఠల్‌కుమారి, ఉపాధ్యాయ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భ్రూణ హత్యలు అరికట్టాలి

కైకలూరు : సమాజంలో నానాటికీ పెరుగుతున్న భ్రూణహత్యలను అరికట్టడం అందరి బాధ్యతని పూర్ణశక్తి జిల్లా కో-ఆర్డినేటర్ పి.జ్యోతిర్మయి అన్నారు. వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం అనే అంశాలపై అవగాహన సమావేశం బుధవారం జరిగింది. కో-ఆర్డినేటర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ మహిళలపై వివక్ష చూపకూడదన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలను అందరూ కలసి అడ్డుకోవాలన్నారు.

ప్రమాదాలపై వాహన డ్రైవర్లకు డిజిటల్ క్లాసు

కైకలూరు : ప్రమాదాల నివారణలకు ప్రతీ వాహనదారుడు కృషి చేయాలని సీఐ రవికుమార్ చెప్పారు. స్థానిక విద్యాంజిలి కాలేజీలో జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి సూచనల మేరకు బుధవారం ప్రమాదాల నివారణపై డిజిటల్ క్లాస్ నిర్వహించారు. ప్రత్యేకంగా రోడ్డు ప్రమాదాలపై తయారు చేసిన సీడీలను డిజిటల్ ప్రొజక్టర్ ద్వారా వివరించారు. వాహన డ్రైవర్లు ప్రమాదకర ప్రాంతాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. టౌన్ ఎస్ఐ ఎ.గణేష్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'ఆనందలహరి' పాఠశాల ప్రారంభం

లోకుమూడి(మండవల్లి): మండలంలోని లోకుమూడి పాఠశాలలో ఆనందలహరి అభ్యసన పాఠశాలను బుధవారం అధికారులు ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి నాగలింగాచారి మాట్లాడుతూ విద్యార్థులు ఆనందలహరి పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఎంపీపీ సాకా జసింత మాట్లాడుతూ ఆనందలహరి పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


చటాకాయి గ్రామం జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి కామినేని


మంత్రికి స్వాగతం చెప్పడానికి ఎండలో నిలబడిన విద్యార్థులు


గురజ గ్రామసభలో మాట్లాడుతున్న జయమంగళ

జన్మభూమిలో సమస్యల రొద

- కొల్లేరు సమస్య పరిష్కరిస్తానన్న మంత్రి
- పలుచోట్ల జనం నిలదీత

కైకలూరు : ఏడాదిగా గ్రామాల్లో వీధిలైట్లు వెలగడం లేదని , మంచినీటి కోసం నానా తంటాలు పడుతున్నామని, సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయని, యథేచ్ఛగా రొయ్యల చెరువులు తవ్వుతున్నా పట్టించుకోవడం లేదని బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో ప్రజలు అధికారులను నిలదీశారు.

సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి

కొల్లేరు సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. మండంలోని చటాకాయి గ్రామపంచాయతీ వద్ద జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్య కుదింపు జరగదన్నారు. కొల్లేరు ఆపరేషన్ సమయంలో జిరాయితీ, సొసైటీ భూములను పంపిణీ చేస్తామన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలిస్తామన్నారు.

కొల్లేటికి పూర్వ వైభవం

చింతపాడు(మండవల్లి): కొల్లేటికి పూర్వ వైభవం తెస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లోకుమూడి, చింతపాడు, కొవ్వాడలంక, మణుగునూరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు సర్పంచుల అధ్యక్షతన జరిగాయి.

వినతిపత్రాలు అందజేత

మంత్రి కామినేని శ్రీనివాస్‌కు ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ విలేకరులు వినతిపత్రాలు అందించారు. తగిన చర్యలు తీసుకోవలసినదిగా మంత్రి తహసీల్దార్ పి.మధుసూదనరావును ఆదేశించారు.

మంత్రికి విద్యార్థుల స్వాగతం!

మంత్రి కామినేని శ్రీనివాస్‌కు స్వాగతం చెప్పడానికి విద్యార్థులు నిలబడడానికి ఇబ్బందులు పడ్డారు. మంత్రికి పూలతో స్వాగతం చెప్పడానికి అరగంట ముందునుంచి వారిని ఉపాధ్యాయులు నిలబెట్టడంతో నానా ఇబ్బందులు పడ్డారు.

అధికారులపై ఆగ్రహం

పడమటిపాలెం(కలిదిండి) : ఏడాదిగా గ్రామంలో వీధిలైట్లు వెలగడంలేదని , మంచినీటి చెరువు పక్కన ఒక రైతు చేపల చెరువు తవ్వుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదనిమ పడమటిపాలెంలో జరిగిన గ్రామసభలో అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

మూలలంక(కలిదిండి) : రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. మూలలంక గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

రాష్ట్రాభివృద్ధే ధ్యేయం

ముదినేపల్లిరూరల్ : రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే ధ్యేయంతో ప్రభుత్వం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే ,టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని గురజలో జరిగిన జన్మభూమి గ్రామసభలో మాట్లాడారు. కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



● **సుదర్శనం :** రూ. 300 దర్శనం ఈ నెల 9 నుంచి ఫిబ్రవరి 28 తేది వరకు అందుబాటు లో ఉన్నాయి.

● **వసతి గదులు :** మార్చి నుంచి అందు బాటులో ఉన్నాయి.బుక్కింగ్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావ లెను.

● **డైరీ :** తిరుమల తిరుపతి దేవస్థానం 2018 డైరీ రూ. 120, క్యాలెండర్ రూ. 90లకు అం దుబాటులో కలవు.

● **ఆర్జిత బ్రహ్మోత్సవం :** (ప్రతిరోజు) మధ్యా హ్నం 1.30గంటలకు – రూ. 200 (ఒకరికి)

● **అష్టదళపాద పద్మారాధన :** ప్రతి మంగళ వారం ఉదయం 5.30 గంటలకు – రూ. 1250 (ఒకరికి)

● **సుప్రభాతం :** ప్రతిరోజు ఉదయం 2.30 గంటలకు – రూ. 120 (ఒకరికి)

● **ఊంజల సేవ :** ప్రతిరోజు మధ్యాహ్నం 1.00 గంటకు – రూ. 200 (ఒకరికి)

● **వసంతోత్సవం :** ప్రతిరోజు మధ్యాహ్నం 2.30 గంటలకు – రూ. 300 (ఒకరికి)

● **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉద యం 5.30 గంటలకు – రూ. 200 (ఒకరికి)

● **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – రూ. 600 (ఒకరికి)

● **కల్యాణం :** ప్రతిరోజు మధ్యాహ్నం 12గం టలకు – రూ. 1000 (జంటకు)

● తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి.

● దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు.

● ఆర్జిత సేవల టిక్కెట్లు 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.

● **కౌంటర్ పనిచేయు వేళలు :**ఉదయం 9 నుంచి 1గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు –	25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు –	రూ.100 గదులు
రూ.500 గదులు –	10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ –240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

వాలీబాల్ విజేత పీబీ సిద్ధార్థ



మ్యాచ్‌లో తలపడుతున్న ఇరు జట్లు

విజయవాడ స్పోర్ట్స్: సిద్ధార్థ అకాడమీ అంతర్ విద్యాలయాల క్రీడా పోటీల్లో భాగంగా బుధ వారం పీబీ సిద్ధార్థ కళాశాలలో వాలీబాల్ పోటీ లు జరిగాయి. నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ పోటల్లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. పీబీ సిద్ధార్థ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఉయ్యూరు ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ కళాశాల జట్టు 2–0 తేడాతో ఏజీ అండ్ ఎస్‌జీఎస్ పై విజయం సాధించింది. తొలుత ఈ పోటీలను సిద్ధార్థ అకాడమీ కార్యద ర్శి పాలడుగు లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రమేష్ అధ్యక్షత వహించగా గౌరవ అతిథు లుగా కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి జంపాల పాల్గొన్నారు. పోటీలను డాక్టర్ ఎస్.శ్రీనివాస్ పర్యవేక్షించారు.

వీఐపీ డైరీ

● **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శా ఖా మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కై కలూరు నియోజకవర్గంలో జరుగనున్న జన్మ భూమి – మా ఊరు కార్యక్రమంలో పాల్గొం టారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటు లో ఉంటారు.

● రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం మచిలీ పట్నంలో ఉంటారు.

● బందరు ఎంపీ, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొన కళ్ల నారాయణరావు ఢిల్లీలో ఉంటారు.

● జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ ఉదయం గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం విజయవాడ వెళతారు.


● కలెక్టర్ బి. లక్ష్మీకాంతం మచిలీపట్నంలో ఉం టారు.

● జాయింట్ కలెక్టర్ కెజ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్–2 పిజ బాబూరావు విజయ వాడలో ఉంటారు.

● జెడ్పీ సీఈవో కెజ శ్రీదేవి పెదపారుపూడి మండలంలో పర్యటిస్తారు.

–చిలకలపూడి(మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



● తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రా లంకరణ సేవ చేస్తారు.

● తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.

● ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.

● ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.

● ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.

● మధ్యాహ్నం 12 గంటలకు మహా నివే దన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పా ర్చన, సాయంత్రం 6 గంటలకు పంచహార తులు సమర్పిస్తారు.

● రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	:	172
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	182

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర -రూ.3.85

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అస్సాం, పశ్చిమబెంగాల్‌లో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
29.7/15.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్–2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

మౌజన్ హత్యను నిరసిస్తూ శాంతి ర్యాలీ

- జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని ముస్లిం సంఘాల డిమాండ్
- ఎంజీ రోడ్డులో ర్యాలీని అనుమతించని పోలీసులు
- కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం


బందర్ రోడ్డులో వెళ్లనీయకుండా ముస్లింలను అడ్డుకుంటున్న పోలీసులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాజమండ్రి మసీదులో ముస్లిం మత గురువు (మౌజన్) హత్యకేసుపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని కోరుతూ ముస్లిం సంఘాలు నగరంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించాయి. తొలుత బెంజిసర్కిల్ నుంచి మహాత్మాగాంధీ రోడ్డులో సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, ముస్లింలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం ర్యాలీని పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో నిర్వహించేందుకు అనుమతించడంతో మదర్ థెరిస్సా విగ్రహం మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకూ ప్రశాంతంగా కొనసాగింది. రాజమండ్రి లాలా చెరువులోని నూరానీ మసీదు మతగురువు మౌజన్ హత్య మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉందని, దానిపై న్యాయ విచారణ జరిపించాలని పీస్ కమిటీ చైర్మన్ ఫారూఖ్ షబ్లీ డిమాండ్ చేశారు.

మతాల మధ్య చిచ్చుపెట్టాలా...

ఘటనను పరిశీలిస్తే నిందితుడు మణిరత్నంతో పాటు, పలువురికి సంబంధం ఉందనే అనుమానాలున్నాయని చెప్పారు. జమాయతే ఇస్లామీ హింద్ మీడియా సెక్రటరీ మహ్మద్ అక్బర్ బాషా మాట్లాడుతూ మతాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలాగా మౌజన్ హత్య ఉందన్నారు. ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం మతగురువు హత్యపై అనేక అనుమానాలు ఉన్నాయని, సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీ వేంకటేశ్వర యోగా గురూజీ మాట్లాడుతూ అందరం సోదర భావంతో మెలుగుతూ ప్రశాంతంగా ఉంటున్న ఆంధ్రప్రదేశ్లో ఇలాంటి ఘటన చోటుచేసుకోవాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయేల్, ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్తార్ అలీ, సుభాని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

అనుమతి తీసుకున్నా అడ్డంకి...

ముస్లిం సంఘాల ప్రతినిధులు నగరంలో శాంతి ర్యాలీ నిర్వహించేందుకు నగర పోలీసు కమిషనర్ నుంచి అనుమతి తీసుకున్నారు. అయినా పోలీసులు అడ్డుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. బెంజిసర్కిల్ నుంచి ర్యాలీ ఎంజీ రోడ్డులో వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడే బైఠాయించడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. డీసీపీ కాంతిరాణా పరిస్థితిని చక్కదిద్దారు.

రాజ్యాధికారంతోనే
దళితుల సమస్యలు పరిష్కారం


సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దళిత, గిరిజన సంఘాల నాయకులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాజ్యాధికారంతోనే దళితుల సమస్యలు పరిష్కారమవుతాయని పలువురు వక్తలు చెప్పారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో దళిత, గిరిజన , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. తొలుత సావిత్రీభాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి దళిత, గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, హాస్టల్స్ మూసి విద్యకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వమే మద్యాన్ని ప్రోత్సహించి పేదల జీవితాలను నాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జెర్రిపోతుల పాలెంలో దళిత మహిళను వివస్త్రను చేసి ఆమెపై దాడి చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. రాజ్యాధికారం సాధించే దిశగా దళిత, గిరిజన మైనార్టీలంతా ఏకంగా కావాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం రాజ్యాధికార జేఏసీ ఏర్పాటు చేశారు. జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహించి దళితుల్ని చైతన్యం చేస్తుందన్నారు. త్వరలో విజయవాడలో సభ నిర్వహిస్తామని వెల్లడించారు. సమావేశంలో దళిత, గిరిజన, మైనార్టీ సంఘాల నాయకులు మేళం భాగ్యరావు, లాం జైబాబు, మణిసింగ్, మెండెం సంతోష్‌కుమార్, పి.మురళీకుమార్, జీఆర్ భగత్‌సింగ్, దాసరి చెన్నకేశవరావు, పి .శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రభుత్వం తీరుపై ఎన్టీటీపీఎస్ కార్మికుల నిరసన

- నోటికి నల్లరిబ్బన్లు కట్టుకొని ప్రదర్శన
- వైఎస్సార్ సీపీ నేత జోగి రమేష్ మద్దతు


నోటికి నల్లరిబ్బన్లతో నిరసన ప్రదర్శన చేస్తున్న జోగి రమేష్, కార్మికులు

ఇబ్రహీంపట్నం(మైలవరం): ఎన్టీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగి రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. వందలాది మంది కార్మికులు నల్ల రిబ్బన్లు నోటికి కట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు టీడీపీ అధికారంలోకి వస్తే ఎన్టీటీపీఎస్ కార్మికులను క్రమబద్ధీకరణ చేస్తానని సీఎం చంద్రబాబు ఇబ్రహీంపట్నం రింగ్‌సెంటర్‌లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా కార్మికుల క్రమబద్ధీకరణకు ఎటువంటి చర్యలు చేపట్టకుండా మోసం చేశారని విమర్శించారు. కంటితుడుపు చర్యగా వేసిన మంత్రివర్గ ఉపసంఘం కూడా ఎటువంటి చర్యలు చేపట్టలేదని చెప్పారు. టీడీపీ మోసాన్ని కార్మికులు గమనించి వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు వీఆర్డీ ప్రసాద్, రీజినల్ అధ్యక్షుడు పి.కుటుంబరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, వెంకటేశ్వరరావు, మహిళా నాయకురాలు సరోజిని, ఐక్యవేదిక నాయకులు అప్పారావు, బాబి, మల్లికార్జున, వలి, శ్యామ్, నాగేశ్వరరావు, బుజ్జి, తదితరులున్నారు.

స్వగ్రామంలో జస్టిస్ జాస్తి చలమేశ్వరరావు


స్వగృహంలో జాస్తి చలమేశ్వరరావు

పెదముత్తేవి(కూచిపూడి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వరరావు ఆయన స్వగ్రామమైన మొవ్వ మండలం పెదముత్తేకి విచ్చేశారు. జస్టిస్ జాస్తి చలమేశ్వరరావు చిరకాల మిత్రులు లింగమనేని చలమయ్య, లింగమనేని రామలింగేశ్వరరావు, బంధువులతో కొంత సమయం గడిపారు. చల్లపల్లి సీఐ జనార్ధనరావు, ఎస్సై పి.సురేష్ జస్టిస్ జాస్తి చలమేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులతో కలిసి గుంటూరు తరలి వెళ్లారు.

రైల్వే పార్సిల్ కార్యాలయంలో తనిఖీలు

- పన్నులు చెల్లించకుండా తరలిస్తున్న రూ.36 లక్షల విలువైన సరుకు స్వాధీనం
- వాణిజ్య పన్నుల శాఖాధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టిన వైనం
- సాక్షి కథనాలతో కదిలిన అధికారులు


రైల్వేపార్సిల్ కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న వాణిజ్య పన్నుల శాఖాధికారులు

సాక్షి, విజయవాడ: రైల్వే పార్సిల్ ఆఫీసు కార్యాలయంపై వాణిజ్యపన్నులశాఖాధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సరైన బిల్లులు లేకుండా రవాణా చేస్తున్న సరుకును అధికారులు గుర్తించారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా రైల్వే పార్శిల్ కార్యాలయం నుంచి రోజూ రూ.2 కోట్లు విలువైన రేడీమేడ్ దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు బిల్లులు చెల్లించకుండా నగరంలోకి వస్తున్నాయంటూ గత నెల 11న 'సాక్షి' దినపత్రికలో 'లోపం.. వరం' అంటూ ఒక కథనం ప్రచురించింది. అధికారులు పట్టించుకోకపోవడంతో వుయ్యూరు సర్కిల్‌కు చెందిన కొండపల్లి శ్రీనివాస్ అనే అటెండర్ రైల్వే పార్శిల్ సమీపంలో అనధికారికంగా తనిఖీలు చేస్తూ రూ.లక్షలు ముడుపులు వసూలు చేస్తున్నాడంటూ 'అవినీతికి అటెండర్' అనే మరో కథనాన్ని ఈ నెల 29న సాక్షిలో ప్రచురితమైంది. ఈ కథనాలకు వాణిజ్యపన్నులశాఖ చీఫ్ కమిషనర్ శ్యామలరావు స్పందించారు. రైల్వే పార్శిల్ కార్యాలయంలో తనిఖీలు చేయమని అడిషనల్ కమిషనర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యు.ఏడుకొండలు, జాయింటు కమిషనర్లు రఘునాథ్, కిరణ్‌కుమార్‌ను ఆదేశించారు. దీంతో వారు రైల్వే పార్శిల్ ఆఫీసుల్లో తనిఖీలు చేశారు. రెడీమేడ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ మొదలైన వస్తువులు సంక్రాంతి పండుగ సందర్భంగా బిల్లులు, వేబిల్లులు లేకుండా రవాణా అవుతున్నట్లు గుర్తించారు. రూ.36 లక్షలు విలువ చేసే 66 లావాదేవీలకు చెందిన సరుకునకు సరైన పత్రాలు లేవని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఎక్కువగా రెడీమేడ్ దుస్తులు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ వస్తువులు ఉన్నట్లు జాయింట్‌కమిషనర్ రఘునాథ్ 'సాక్షి'కి తెలిపారు.

కృష్ణాజిల్లా | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

ఇదేమి.. జన్మభూమి

రెండోరోజూ రసాభాసే..

సాక్షి, అమరావతి బ్యూరో: టీడీపీ ఆర్భాటంగా మొదలుపెట్టిన ఐదో విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం బుధవారం రెండోరోజూ రసాభాసగానే సాగింది. జిల్లావ్యాప్తంగా పలుచోట్ల ప్రజాప్రతినిధులను, అధికారులను లబ్ధిదారులు నిలదీశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు, పింఛన్లు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో నిరసనగా వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు జన్మభూమి సభలను బహిష్కరించారు. ప్రజల ఆదరణ కొరవడటంతో విద్యార్థులతో సభను నిర్వహించి అధికారులు మమా.. అనిపించారు.

నిరసనలు.. బాయ్‌కాట్లు..

- నూజివీడు పట్టణంలోని 3, 4 వార్డుల్లో బుధవారం జన్మభూమి జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు పాల్గొన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు కానీ, నివేశన స్థలాలు కానీ, పింఛన్లు కానీ ఇవ్వకుండా కేవలం ఉపన్యాసాలు మాత్రమే చేస్తుండటంపై నిరసనగా మూడో వార్డులో ఆయన ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే ధర్నా చేస్తుండటంతో అధికారులు జన్మభూమి ముగిసిందంటూ వెళ్లిపోయారు. నాల్గో వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్.. ప్రభుత్వ తీరుకు నిరసనగా జన్మభూమి కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు.
- తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప, కొత్తపల్లి గ్రామసభల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రక్షణనిధి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకే అందుతున్నాయని ఎమ్మెల్యే ఆరోపించగా, టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు ఆయనపై వాగ్వివాదానికి దిగారు.
- నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం కాండ్రపాడులో జరిగిన గ్రామసభలో అధికారులను గ్రామస్తులు పలు సమస్యలపై నిలదీశారు. గ్రామంలో అర్హులకు పింఛన్లు రావడం లేదని, మరుగుదొడ్లు నిర్మించుకున్నా రెండేళ్లుగా బిల్లులు ఇవ్వట్లేదని లబ్ధిదారులు నిలదీశారు. గ్రామస్తులతో పాటు ఎంపీపీ కస్తాల రవిబాబు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ కొండా కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కృష్ణ, స్వామి, కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఎవరెవరికి ఇళ్లు కేటాంచారో చెప్పాలని నిలదీశారు. అలాగే, రూ. 30 లక్షలు మంజూరైనా.. కర్మల భవనం ఎందుకు నిర్మించలేదని పశ్నించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులను టీడీపీ నాయకులు గెంటేశారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వివరణ ఇవ్వకుండానే సభ నుంచి వెళ్లిపోయారు.



జి.కొండూరు మండలం కుంటముక్కలలో ఏపీఎంను ప్రశ్నిస్తున్న రైతు

రాలు శేషమ్మ తదితరులు నేలపై కూర్చుని, అధికారులకు పూలను అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం సభను బహిష్కరించారు. నందిగామ పట్టణంలో రెండోరోజు గ్రామసభలు 3, 4 వార్డుల్లో జరిగాయి. ఆ సభలకు ప్రజల నుంచి ఆదరణ కొరవడటంతో విద్యార్థులను కుర్చీల్లో కూర్చొబెట్టి సభ నిర్వహించారు.

- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని మధురానగర్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కేటాయించాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును సీపీఎం నాయకు
- కైకలూరు నియోజకవర్గంలో చటాకాయి, చింతపాడు, వడాలిల్లో జరిగిన సభలకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ హాజరయ్యారు.

లోకేష్ బాబు.. ప్రసంగాలతో డాబు

పోరంకి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ ప్రజా సమస్యలపై ప్రస్తావించకుండా ప్రభుత్వ పనితీరుపై ఊకదంపుడు ప్రసంగం చేసి వెళ్లిపోయారు.

రాజకీయ వివక్ష నిరూపిస్తా..

తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి సవాల్

వినగడప(గంపలగూడెం): సంక్షేమ పథకాల అమల్లో కొనసాగుతున్న రాజకీయ వివక్ష నిరూపిస్తానంటూ తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి టీడీపీ నాయకులకు సవాల్ విసిరారు. 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమంలో భాగంగా మండలంలోని వినగడపలోని పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు న్యాయం జరిగేలా అధికారులు ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని సూచించారు. టీడీపీకి చెందిన ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగానే పథకాలు అమలు చేస్తున్నామని, ఈవిషయమై సభాముఖంగా సవాల్ చేస్తున్నానన్నారు. అప్పటి వరకు సజావుగా సాగిన సభ గందరగోళంగా మారింది. ఎమ్మెల్యే రక్షణనిధి తెలుగుదేశం నాయకులకు ప్రతి సవాల్ చేశారు. ఈ దశలో ఎమ్మెల్యే, ఎంపీపీల నడుమ వాదోపవాదాలు జరిగాయి. సభ పూర్తిగా అదుపుతప్పి తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ వర్గీయుల నడుమ ఘర్షణకు దారితీసింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్‌లు, కాలనీ గృహాలు, సీఎం రిలీఫ్ ఫండ్, కార్పొరేషన్ రుణాలు అన్నింట్లోనూ వివక్ష చూపుతున్నారని వీటిపై సాక్ష్యాధారాలతో సహా బయటపెడతానని సవాల్ విసిరారు.



టీడీపీ నేతలను నిలదీస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

సమస్యలు పరిష్కరించనప్పుడు జన్మభూమి ఎందుకు?

వార్డుసభ వద్ద ఎమ్మెల్యే ప్రతాప్ ధర్నా



ప్రజలకు న్యాయం జరగడం లేదంటూ పట్టణంలోని 3వ వార్డులో ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు : ప్రజల సమస్యలు పరిష్కరించనప్పుడు జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం ఎందుకని, కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్వహించేది ఊకదంపుడు ఉపన్యాసాలను వినిపించడానికా అని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని 3, 4 వార్డుల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి వార్డు సభలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పలువురు మహిళలు వచ్చి నాలుగు జన్మభూమిల్లో అర్జీలు ఇచ్చినా తమకు రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని వాపోయారు. ఇదేసమయంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పగడాల సత్యన్నారాయణ, సీపీఎం పట్టణ కార్యదర్శి జీ రాజు, మూడో వార్డు కౌన్సిలర్ జొన్నాడ రామారావు తదితరులు కూడా రేషన్‌కార్డులు, పింఛన్‌లు, నివేశన స్థలాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ గత జన్మభూమిలో నూజివీడు పట్టణం, మండలంలో కలిపి 1700 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, జన్మభూమి ఆఖరిరోజున ఇస్తామని అధికారులు చెప్పారని, తీరా వాటిని ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టారని, వాటిలో ఇప్పటికి ఎన్ని ఇచ్చారో సభలో తెలపాలని ఆర్డీవో చెరుకూరి రంగయ్యను కోరారు. ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కౌన్సిలర్ల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగి జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో నిరసనగా ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు జన్మభూమి వార్డుసభ వద్దే రోడ్డుపై ధర్నాకు దిగారు. ధర్నాను విరమించుకోవాలని ఎమ్మెల్యే పట్టణ సీఐ మేదర రామ్‌కుమార్ కోరగా ఆయన నిరాకరించారు. అధికారులు జన్మభూమి కార్యక్రమం ముగిస్తున్నట్లుగా ప్రకటించి అక్కడి నుంచి నాలుగో వార్డుకు వెళ్లిపోయారు.

బాయ్‌కాట్ చేసిన ఎమ్మెల్యే ప్రతాప్

ఉపన్యాసాలకే పరిమితమవుతున్న జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనడం వృథా కాబట్టి, బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బసవా రేవతి, కౌన్సిలర్లు జొన్నాడ రామారావు, కంచర్ల లవకుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పగడాల సత్యన్నారాయణ, సీనియర్ నాయకులు రామిశెట్టి మురళీకృష్ణ, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28లోగా వివరాలు నమోదు చేయాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఫిబ్రవరి 28వ తేదీలోగా పీఏసీఎల్‌లో రూ.2500లోపు పెట్టుబడిదారులంతా తమ వివరాలను సెబీ తెలియపరచిన వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని పీఏసీఎల్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ మురళీబాబు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలను www. rebicommireepacfund.comలో నమోదు చేసుకోవాలని కోరారు. ఖాతాదారులు పీఏసీఎల్ సర్టిఫికెట్‌పై ఉన్న పేరు, రావలసిన మొత్తం, ఖాతాదారుని సెల్‌నెంబర్, ఆధార్, పాన్‌కార్డ్, బ్యాంకు ఖాతానంబర్, కోడ్ వంటి వివరాలు నమోదు చేయాలన్నారు. పూర్తి వివరాలకు పీఏసీఎల్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను లేదా 9949356667, 9348455567 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జన్మభూమి నిర్వహణలో జిల్లా ప్రథమస్థానం

ఇంటింటికి కొళాయికి
రూ. 850కోట్లు మంజూరు

విజయవాడ: జన్మభూమి కార్యక్రమాల నిర్వహణలో కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ బి. లక్ష్మీకాంతం చెప్పారు. బుధవారం రాత్రి ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా 240 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించామన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా కృష్ణాజిల్లా సరికొత్త పంథాలో పండుగ వాతావరణంలో జన్మభూమి నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రధానంగా గ్రామ స్థాయి నుంచి 10 అంశాలపై స్టార్‌లు ఇచ్చి అన్ని మౌళిక సదుపాయాలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మరుగుదొడ్లు, పాఠశాలలు, డ్రైనేజ్‌లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, రహదారులు, ఫైబర్ నెట్, ఆరోగ్యం, పౌష్టికాహారం తదితర



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అంశాలపై దృష్టి కేంద్రీకరించి అవి సరిగా ఉంటే స్టార్‌లు ఇస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అభ్యున్నతి పథకాన్ని కృష్ణా జిల్లాలో ప్రారంభించి బలహీన వర్గాల ఆర్థిక స్వావలంబనకు గొర్రెలు, కోళ్లు అందిస్తున్నామని చెప్పారు. ఈనెల 11వ తేదీన జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో సుమారు ఐదున్నర లక్షల మందికి రూ.1300 కోట్లు రుణాలు, ఉపకరణాలు పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో ఇంటింటికి కుళాయి పథకానికి రూ.850కోట్లు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. మూడు నెలల్లోగా పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో కూడా జిల్లా ముందంజలో ఉందన్నారు.

ఫిబ్రవరి 4 ఫెలీకాన్ ప్యారడైజ్ ఫెస్టివల్

ఫిబ్రవరి 4వ తేదీన ఆటపాకలో ఫెలీకాన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. 30వేల పక్షులతో ఫెస్టివల్ జరుగుతుందని వివరించారు. అక్కడ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గాయనీగాయకులతో శాస్త్రీయ సంగీతంపై కచేరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు రైల్వే జీఎం యాదవ్ రాక

రైల్వేస్టేషన్(విజయవాడ): విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని రాజమండ్రి, ఏలూరు, కాకినాడ రైల్వేస్టేషన్‌లలో ఈనెల 5న దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ తనిఖీలు చేయనున్నారని విజయవాడ డివిజన్ ఇన్‌చార్జ్ పీఆర్వో జే.వి.ఆర్కే రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరిహారం ఇప్పించండి

ఉయ్యూరు: జాతీయ రహదారి విస్తరణలో పెనమలూరు నియోజకవర్గంలో గ్రామ కంఠాల్లో నిర్వాసితులకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని జై భీమ్ సంస్థ కన్వీనర్ కొండా ప్రవీణ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. పోరంకిలో జన్మభూమి – మా ఊరు సభకు హాజరైన పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్‌ను ప్రవీణ్‌కుమార్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. విస్తరణలో పరిహారం అందక పేదలు పడుతున్న ఇబ్బందులను వివరించారు.





పుస్తక మహోత్సవంలో పాఠకుల సందడి

పుస్తక మహోత్సవంలో నేడు

- సాయంత్రం 4 గంటలకు గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ నుంచి పుస్తకప్రియుల పాదయాత్ర ప్రారంభమవుతుంది. దీనిని మంత్రి భూమా అఖిలప్రియ ప్రారంభిస్తారు.
- సాయంత్రం 6.30 గంటలకు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ టాక్‌షో జరుగుతుంది.
- రాత్రి 8 గంటలకు 'సోర్స్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ తెలుగ్స్' పుస్తకావిష్కరణ సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది. దీనికి ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు.

\- వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

అరుదైన స్టాల్స్ ఇవిగో..



పుస్తకం.. విజ్ఞాన భాండాగారం. అయితే, మీ అభిరుచులకు తగ్గ పుస్తకం వెతికి ఆ భాండాగారం మీ సొంతం కావాలంటే మాత్రం కాస్త నిరీక్షించాలి. శోధించి సాధించాలి. విజయవాడ పుస్తక మహోత్సవంలో అంత నిరీక్షణ అవసరం లేదు. ఎందుకంటే కొంతమంది అభిరుచులకు తగ్గ పుస్తకాలు ఇక్కడ కొన్ని స్టాల్స్‌లో మాత్రమే లభిస్తున్నాయి. అవేంటో తెలుసుకోండి. మీ నిరీక్షణకు కళ్లెంవేసి విజ్ఞానమాల ధరించండి.

– విజయవాడ కల్చరల్

పనిచేస్తూ.. చదువుకుంటూ



స్టాల్ నంబరు 244

కారణాంతరాల వల్ల చదువు మధ్యలో మానేసిన వారికి విద్యా సౌకర్యం కలిగించాలనే ఆశయంతో ఇందిరాగాంధీ సార్వత్రిక విద్యాలయం (ఇగ్నో) పనిచేస్తోంది. పనిచేస్తూ చదువుకోవడం ఈ సంస్థ లక్ష్యం. డిగ్రీ చదువుతో పాటు ఖాళీ సమయంలో వృత్తివిద్యను అభ్యసించవచ్చు. ప్రతి ఆదివారం కేబీఎన్ కాలేజీలో స్టడీ క్లాస్‌లు నిర్వహిస్తారు. పదో తరగతి లేదా ఇంటర్ పాస్ అయ్యి ఉండాలి. ఈ కేంద్రం జారీచేసిన సర్టిఫికెట్‌కు గుర్తింపు ఉంటుంది. వృత్తివిద్యకు సంబంధించిన కోర్సులలో శిక్షణ ఉంటుంది. వీటితో పాటు డిగ్రీ, పీజీలో వివిధ శాఖలకు సంబంధించిన కోర్స్‌లూ చదువుకోవచ్చు. వివరాలకు 0866–2565253 సంప్రదించవచ్చు.

విశ్వనాథ సాహిత్యమంతా ఒకచోట



స్టాల్ నంబరు 213

జ్ఞానపీఠ్ పురస్కారం పొందిన విజయవాడవాసి విశ్వనాథ సత్యనారాయణ. ఆయన సాహిత్య జీవితంలో లక్షకుపైగా పేజీలు రాశారంటారు. ఆధునిక సాహిత్యం నుంచి ప్రాచీన సాహిత్యం వరకూ ఆయన అనేక పుస్తకాలను రచించారు. ఎంతో విలువైన విశ్వనాథ సంపూర్ణ సాహిత్యమంతా ఒకేచోట దొరుకుతుంది. విడిగానూ, సెట్‌గానూ పొందవచ్చు. ఏకవీర, రామాయణ కల్పవృక్షంతో కలిపి నవలు, కథలు, తదితరాలు లభ్యమవుతాయి.

శ్రీశ్రీ సాహిత్యనిధి



స్టాల్ నంబరు 188

శ్రీశ్రీ సాహిత్య నిధి ఈ స్టాల్‌ను నిర్వహిస్తోంది. బాధ్యుడు శింగంపల్లి అశోక్‌కుమార్. శ్రీశ్రీపై వచ్చిన పుస్తకాలు, ఆయన రచించిన పుస్తకాలు ఇక్కడ లభ్యమవుతాయి. ప్రతినెలా విడుదలచేసే శ్రీశ్రీ బులిటెన్ కూడా ఇక్కడ ఉంది. దాదాపు వంద పుస్తకాలు చూడవచ్చు.

అరుణతార అదిగో..



స్టాల్ నంబరు 99

విప్లవ రచయితల సంఘం అరుణతార స్టాల్‌ను నిర్వహిస్తోంది. ప్రజా ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, కార్మికుల పోరాటాలు, పోరాట సమయంలో సాధించిన విషయాలు, అపజయాలకు సంబంధిన సాహిత్యం దొరుకుతుంది. విరసం నెల వారీ ప్రతిక అరుణతార పేరుతో ఈ స్టాల్ నడుస్తోంది. విరసం సాహిత్యంతా దాదాపు లభ్యమవుతుంది.

సాహితీ ప్రపంచంలో అతివలు కీలకం

రచయిత్రి ఓల్గా



మాట్లాడుతున్న రచయిత్రి ఓల్గా

విజయవాడ కల్చరల్: సాహితీ ప్రపంచంలో స్త్రీలు కీలకపాత్ర పోషిస్తున్నారని రచయిత్రి ఓల్గా అన్నారు. పుస్తక మహోత్సవంలోని సీవీ సాహిత్య వేదికపై బుధవారం 'సాహితీ సృజనలో స్త్రీలు' అంశంపై సాహితీ సమావేశం నిర్వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న ఓల్గా మాట్లాడుతూ స్త్రీలను, సాహిత్యాన్ని వేర్వేరుగా చూడలేమన్నారు. స్త్రీ వాద రచయిత్రి పి.సత్యవతి సభకు అధ్యక్షత వహించారు. సాహితీవేత్తలు కేఎస్ మల్లీశ్వరి, షాజహానా, విమల, చంద్రలత మాట్లాడారు.

అనువాదాలతోనే తెలుగు వికాసం : యార్లగడ్డ



పుస్తకావిష్కరణలో యార్లగడ్డ తదితరులు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): తెలుగు సాహిత్యాన్ని జాతీయ, అంతర్జాతీయ భాషల్లోకి అనువదించినప్పుడే తెలుగు మరింత వికసిస్తుందని మాజీ ఎంపీ, ప్రముఖ సాహితీవేత్త యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ముద్రించిన తెలుగు భాష–చరిత్ర, శతవసంతాల తెలుగు కథ, మహాభారత చరిత్రము, విశ్వకథా శతకం పుస్తకావిష్కరణలు సీవీ సాహిత్య వేదికపై బుధవారం రాత్రి జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పుస్తకాలను ఆవిష్కరించారు. పుస్తక రచయిత, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆచార్య వెలమల సిమ్మన్న, విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రసంగించగా, సభకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. లయోల కళాశాల తెలుగు విభాగాధిపతి గుమ్మా సాంబశివరావు పాల్గొన్నారు.

పిల్లల పెంపకం ఒక కళ : యండమూరి



పుస్తకావిష్కరణలో యండమూరి, కొల్లు తదితరులు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): పిల్లల పెంపకం ఒక కళ అని సుప్రసిద్ధ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. యండమూరి వీరేంద్రనాథ్, ప్రముఖ చిన్న పిల్లల సైకియాట్రిస్ట్ విశాల్ ఇండ్ల రచించిన 'టీన్స్, పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకాన్ని నవసాహితీ బుక్‌హౌస్ ప్రచురించింది. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని సీవీ సాహిత్య వేదికపై బుధవారం రాత్రి జరిగింది. మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ పిల్లల పెంపకం, ఎదురవుతున్న సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పుస్తకంలో పొందుపరిచామన్నారు. యండమూరి వీరేంద్రనాథ్ వంటి ప్రముఖులు పిల్లల పెంపకంపై పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇండ్ల రామసుబ్బారెడ్డి సభకు అధ్యక్షత వహించగా, డాక్టర్ విశాల్ ప్రసంగించారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

– సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra



వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు ప

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ల్లో... ...ాంగిస్తా!


మెరిసిన సంతోషం


గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు


జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

Education

■NIOS & APOS ద్వారా డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీ ద్వారా డైరెక్ట్ డిగ్రీ & PG. శ్రీ మేధాశ్రీ అకాడమీ ✆ 81217 63666 [B-817]

Goods

PACKERS & MOVERS

■మీరు ఇల్లు మారాలంటే అమ్ములు ప్యాకర్స్ & మూవర్స్ ప్యాకింగ్స్ లోడింగ్ / అన్‌లోడింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ ఏ ప్రాంతానికైనా సరే సంప్ర. ✆ 96662 49249, 90520 16555 [B-135]

Real Estate

FLAT FOR SALE

■మచిలీపట్నం పోర్టు సిటీలో న్యూ మున్సిపల్ కార్యాలయం దగ్గర లేఅవుట్స్ ఫ్లాట్స్ కలవు గజం కేవలం 3900 మాత్రమే ✆ 90320 51508 [B-696752]

■విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర ✆ 96031 45395 [B-759]

■సింగ్‌నగర్, ఇందిరానాయక్‌నగర్, మహాలక్ష్మి టవర్స్ 3rd ఫ్లోర్‌లో 3B/Rఫ్లాట్ (కబోర్డ్స్ వర్క్‌తో) ఫ్లాట్‌నెం. 302, లిఫ్ట్& కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. ✆ 99497 45666 [B-926963]

HOUSE FOR SALE

■గన్నవరం ఔటర్‌రింగ్ రోడ్డుకి అతి సమీపంలో గన్నవరం నుండి 8 KM దూరంలో గన్నవరం to గుడివాడ రోడ్డులో వెల్దిపాడులో 700 చ॥గ॥ స్థలంలో ఇల్లు అమ్మబడును. 45 లక్షలు. ✆ 92916 60918 [B-926633]

PLOT FOR SALE

■మధ్యతరగతివారు అధిక ఆదాయం సంపాదించే అవకాశం. తక్కువపెట్టుబడి, ఎక్కువ భూమి. 22 సెంట్లు, 100 ఎర్ర చందనం చెట్లు (పట్టాదారు పాస్‌బుక్‌తో) స్పాట్ రిజి॥ 8వ సం॥ నుండి ఆదాయం 15గ్రా. గోల్డ్ ఫ్రీ.✆ 88018 03689 [B-0215]

■VJA-HYD హైవే చిల్లకల్లు జంక్షన్ నుండి 3 Km తిరుమలగిరి నందు ఇళ్ళ మధ్య BT రోడ్ ఫేస్ తిరుమల గార్డెన్ నందు గజం కేవలం 2300/- మాత్రమే. Ph: 9392785678, 9394085188 [G-676394]

■విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు, చ॥గ॥ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 95051 83218 [B-761]

■APలో ఎవ్వరు ఇవ్వలేని ఛాలెంజ్ ధర CRDA Approval Site రాజధానికి దగ్గర మరియు ఔటర్ రింగ్‌రోడ్డు దగ్గరలో చ॥గ॥ Rs. 3999 మాత్రమే. ✆ 90301 41199 [B-004]

TO-LET

■తాడిగడప, బాలాజీనగర్‌లో, బందరు రోడ్డుకు ఆనుకొని డోర్ నెం. 1-5/4 నందు 2 B/R ఫ్లాట్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 90000 48580, 94911 44071. [B-0926683]

■నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ॥గ॥ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 92464 60822 [B-764]

TO-LET COMMERCIAL

■హనుమాన్‌పేట గాంధీనగర్ N-E కార్నర్ గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులు, గోడౌన్లు షాపులకు గవర్న్ రేపేట, గ్రౌండ్‌ఫ్లోర్, ఫుల్లీ ఫర్నిషింగ్ ఉన్న ఏసీ అద్దెకు. ✆ 98662 00491, 95151 14704 [B-178]

HOSTEL FOR TO-LET

■విజయటాకీస్ దగ్గర 80 మంది పట్టే రన్నింగ్ హాస్టల్ ఫర్నిచర్‌తో కలిపి అద్దె పద్ధతిలో అమ్మకం. & గ్రౌండ్ ఫ్లోర్ 300, 1600 SFT ఆఫీసులు, షాపు, గోడౌన్లకు అద్దెకు ✆ 94407 82499 [B-207]

Services

BUSINESS OFFER



■Golden Opportunity for Investment. Double Your Amount in 6 to 9 Months. Land Security & Agreement. 100% Safe & Secure Investment 9396773456 [G-676395]

■మైనవ్వ వస్తువు తయారు చేసి అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీనివాసా కాండిల్స్ & డాల్స్. ఫోన్: 99404 68903 / 73974 93501. [V- 688780]

GOLD FINANCE



■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. 100% Genuine క్రెడిట్ కార్డ్, బజాజ్ కార్డ్‌పై క్యాష్ ఇవ్వబడును.✆ 96039 41444 [B-878]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) సంప్ర॥ ✆ 95813 29448. [B-699562]

■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జెస్. సంప్ర: 8790624566 [C-884000]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

ASTROLOGY

■కేరళ క్షుద్రమాంత్రిక జ్యోతిష్యం. ఉచిత భవిష్యం ఖచ్చిత పరిష్కారం. స్త్రీ, పురుషుల ఏ రకమైన కఠిన సమస్యయైనా 2 గం.ల్లో పరిష్కారం చూపబడును. పండిత్ వామన్ భట్. 72888 01008. [V- 688779]

MOSQUITO SCREENS

■దోమలున్నాయా? ఇంపోర్టెడ్ మస్కిటో డోర్స్ & స్క్రీన్స్. జర్మన్‌బ్రాండ్ క్యాప్, చిమ్నీస్ & హబ్స్, కిచెన్ ఎస్సెస్సరీస్. స్మార్ట్ కిచెన్ 'n' ఇంటీరియర్స్,M.G రోడ్, VJA ✆ 90630 10101 [B-834]

AYURVEDA



■శృంగార సమస్య శీఘ్రస్ఖలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గుళికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

WEIGHT LOSS

■5వారాలలో డైట్ లేకుండా 8-10 KG లబరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [H-15092]

BEAUTY COURSE



■సంక్రాంతిసందర్భంగా వారంరోజుల్లో బేసిక్ బ్యూటీకోర్సు నేర్పించి సర్టిఫికెట్ ఇవ్వబడును. అడ్వాన్స్, ఐబ్రోస్, ఆరోమా పూర్తి డిప్లొమా కోర్సులలో 50% ఫీజు తగ్గింపు (స్త్రీలకు మాత్రమే) ✆ 79898 94579 [B-455]

INSURANCE

■LIC Whole Life Endowment Guaranteed 100 years Pension, Child Education, Marriage Plans available. Gupta ✆ 98855 81774 [B-777]

చెదలు నివారణ

■DPC చెదలు & బొద్దింకల నివారణ. నిర్మాణంలో వున్న కొత్త & పాత ఇల్లకు చెదలు నివారణ చేయబడును. సంప్ర: 8500695434, 8886385577. [T-6917]

లీజుకు కావలెను

■Ten Tyres Rockbody 2014-17 Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]

Wanted

■లేడీ ఇన్‌ఛార్జి పూర్తి కంప్యూటర్ నాలెడ్జితో డోర్ ప్యాక్టర్, పైపుల రోడ్డులో కుడివైపు 5వ లైను నందు 10am to 8pm చేయుటకు వెంటనే కావలెను. సంప్ర: ✆ 92464 72842. [B-0926694]

■Idea Cellular Ltd Postpaid డిస్ట్రిబ్యూటర్ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా డీలర్స్, సబ్ డీలర్స్, మా. ఎగ్జిక్యూటివ్స్, ఫ్రీ లాన్సర్స్ కావలెను. నో ఇన్వెస్ట్‌మెంట్, Only Income. ✆ 7207667207. [B-595846]

■Idea Office నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (F)-3, Sales Executives (M)-6 అర్జంట్‌గా కావలెను. ✆ 90301 43999, 91337 78999 [B-0222]

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం మరియు వసతి కలదు. ✆ 70953 15555, 70956 27777 [B-0223]

■నో ఇన్వెస్ట్‌మెంట్, నో డోర్ టు డోర్ సేల్స్ పార్ట్ / ఫుల్ టైమ్ చేస్తూ హై ఇన్‌కం ఏర్పర్చుకునే అవకాశం. A. 20+, Q. 10th టు ఏదైనా డిగ్రీ. సంప్ర. ✆ 80198 36864 [B-883]

■Wanted Telecallers, Office Girls Salary : 6000/- to 15,000/- Cell ✆ 87906 09955 [B-1308]

■విజయవాడలో ప్రముఖ ఫ్లెక్సీ ప్రింటింగ్ నందు అనుభవంగల ఫోటోషాపి డిజైనర్స్, ఫ్లెక్సీ పేస్టింగ్ వర్కర్స్, కంప్యూటర్ Excel ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం. ✆ 96662 00448, 9951888817. [B-0886545]

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు విజయవాడ సిటీ, గుడివాడలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ: 8గం, 12 గం॥, మంచి జీతం. ✆ 9908126674, 9553923458. [B-699509]

■విజయవాడ బందరు రోడ్డు మరియు బ్యాంక్ కాలనీ దగ్గర్లో ఆఫీసుల యందు 8 గం॥ డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర: ✆ 95333 48491. [B-595835]

■ఆర్గానిక్ ప్రాడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్‌లు మరియు మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. స్త్రీలకు ప్రాధాన్యం కలదు. సం : 9299993589, 9247718347 [B-579400]

■ఉచిత శిక్షణ మరియు ఉపాధి కేంద్రం. MEPMA ఆధ్వర్యంలో Tally, MS Office, Typing & Personality Develpement కోర్సులలో ఉచిత శిక్షణ. KBN కాలేజీ ఎదుట, VJA-1. ✆ 9182934370, 7331123828. [B-0886527]

■మేనక జాబ్ సర్వీసెస్. మీ అర్హతలకు తగిన ఉద్యోగాలకై వెంటనే సంప్రదించండి. పార్ట్ టైమ్ జాబ్స్ కలవు. ✆ 9052003997, 0866-3245252. [B-0221]

■Work From Home. are you Looking for part time Jobs? Contact: 9866455718, 9985336827. [B-595849]

■మీరు 10th, Inter, ITI, Diploma, Degree చదివి, నిరుద్యోగులుగా ఉన్నారా ఐతే మాకు మిస్డ్‌కాల్ ఇవ్వండి. ✆ : 9160244483 / 9160844483, వయస్సు: 18-25 [B-926697]

■గ్రామీణప్రాంతములోనివసించే యువతీ/యువకులకు ఉపాధితోకూడిన శిక్షణ తరగతులు ప్రారంభమైనవి.భోజనం&హాస్టల్‌వసతిఉచితంEdujobs academy pvt. ltd 9493920917, 7989581807 [G-676390]

■మీ జిల్లాల్లోని ప్రై॥ ప్రై॥ LTD కం॥కు సూ॥వైజర్స్, ప్యాకర్స్, ITI అలీట్రీడ్స్ ఇన్‌ఛార్జెస్, ఆపరేటర్స్ కావలెను. జీతం : 13,500/- ఆపైన + O.T కలదు. బో॥ 2 వేలు. రూం+భో॥ ఫ్రీ. Ph : 96760 28517. [V- 301]

■Benz Circle, Trend Set Mall,2nd Floor గల Mantrini Fashion నందు Sales girlsగా పనిచేయుటకు inter-degree చదివిన అభ్యర్థులు కావలెను, టైం: 11am-9pm. జీతం: 7000-8000 +overtime. 9581054054 [G-676335]

■విజయవాడ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్, సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి. 88866 77139, 79933 86338 [G-676336]

■Bosch కంపెనీ కొరకు కృష్ణాజిల్లాలో ఏరియాల వారీగా ఫ్రాంచైజీస్ కొరకు సంప్రదించగలరు. ✆ 94405 36040, 92914 48899 [B-831]

■ప్రముఖ కంపెనీ సొంత వెంచర్స్ & అపార్ట్‌మెంట్స్ మార్కెటింగ్‌కు పార్ట్/ఫుల్‌టైమ్ మార్కెటింగ్ పర్సన్స్ & టెలీకాలర్స్ కావలెను. క్రొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును ✆ 93979 52753 [B-2536]

■ లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. భవానీపురం, విద్యాధరపురం వారికి ప్రాధాన్యత. నేరుగా సంప్ర. శ్రీ హరినాథ్ ఆయిల్ ట్రేడర్స్, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, విజయవాడ. [B-0926975]

■ఇంటిపట్టునుంటూ ఇంటిపని, వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు స్త్రీలు కావలెను. వయసు 25-45, జీతం: 8-10 వేలు రూం, భోజనం ఉచితం. Cell: 73306 93779 [G-630]

■మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరు అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■Wanted Marketing Executives: Qly: SSC & above, Age: 19yrs above, G:M/F, Sal: Rs. 20K+Incentive+ Commission. Ph: 8341395703, 9703679201. [HA-921]

■Career Walk వారిచే ఉచిత శిక్షణ & ఉద్యోగ అవకాశాలు హార్డ్‌వేర్ నెట్‌వర్కింగ్, Tally, CRS, DTP కంప్యూటర్ కోర్సులు ✆ 88978 07866, 79899 58737 [B-822]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాటకం తెలుగువారి ఆత్మ

రచయిత యండమూరి వీరేంద్రనాథ్



యండమూరిని సత్కరిస్తున్న నిర్వాహకులు

విజయవాడ కల్చరల్: నాటకం తెలుగువారి ఆత్మ అని రచయిత యండమూరి వీరేంద్రనాథ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, మహతి క్రియేషన్స్ సంస్థలు మూడు రోజులుగా మొగల్రాజపురం సిద్దార్థ అకాడమీలో నిర్వహిస్తున్న సాంఘిక నాటకోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యండమూరి మాట్లాడుతూ ప్రతి అవయవాన్ని విజయంగా మలచుకోవాలని సూచించారు. అభిరుచి ఉన్న రంగంలో కృషి చేస్తే రాణించవచ్చని చెప్పారు. నాటక అకాడమీ వైస్ చైర్మన్ డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు మాట్లాడుతూ పరిషత్‌లే నాటకరంగాన్ని ఆదుకుంటున్నాయని తెలిపారు. సినీ నటుడు కోట శ్రీనివాసరావు కళాకారులను ఆశీర్వదించారు. కెన్నెర ఆర్ట్స్ థియేటర్స్ కార్యదర్శి మద్దాళి రఘురాం, మహతి క్రియేషన్స్ నిర్వాహకుడు మద్దాళి రఘురాం తదితరులు పాల్గొన్నారు. సాంఘిక నాటకాల ప్రదర్శనలో భాగంగా తెలుగు కళాసమితి విశాఖపట్నంవారి కుక్కపిల్లనాటికను ప్రదర్శించారు.


అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ముసునూరు(నూజివీడు):బస్‌షెల్టర్‌లో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై శివనారాయణ తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ధర్మాజీగూడెంకు చెందిన బండి రంగారావు నూజివీడు మండలం జంగంగూడెంలో ఇల్లరికం అల్లుడుగా ఉంటున్నాడు. గతనెల రోజులుగా భార్యాభర్తల వివాదాల నేపథ్యంలో గోపవరంలో బంధువుల ఇంటికి వచ్చి పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం తాగుతూ గడుపుతున్నాడు. బుధవారం ఉదయం గోపవరం బస్‌షెల్టర్‌లో మృతి చెంది ఉండడాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తలపై బలమైన గాయం ఉందని కారణాలు పోస్టుమార్టం నివేదిక తర్వాత తెలుస్తాయని ఎస్సై చెప్పారు.

ఎట్టకేలకు కొత్త మండలాలు

- బ్రిటీషు కాలం నాటి తాలూకాఫీస్ విస్తరణ
- నెల రోజుల్లో నాలుగు మండలాలు ఏర్పాటు

విజయవాడ: దాదాపు పన్నెండున్నర లక్షల జనాభా కలిగిన విజయవాడ రెవెన్యూ నగరాన్ని ఎట్టకేలకు విస్తరించే ప్రతిపాదనకు తొలి అడుగు పడింది. బ్రిటీషు కాలం నుంచి బెజవాడ గ్రామంగా ఉన్నప్పుడు ఏర్పాటైన తాలూకా కేంద్రాన్ని విస్తరించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నెల రోజుల్లో నగరంలో నాలుగు కొత్త మండలాలు ఏర్పాటు కానున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభుత్వం సీసీఎల్ఏ ద్వారా ఆర్థికశాఖకు కూడా కొత్త అర్బన్ తాలూకా కేంద్రాన్ని విభజించి నాలుగు రెవెన్యూ మండల కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం కూడా నాలుగు మండల రెవెన్యూ కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు చేయనున్నారు. బ్రిటీషు పాలకులు ఆనాడు సుమారు 12వేల జనాభా కలిగిన బెజవాడ గ్రామంలోని గాంధీనగర్‌లో తాలూకా కేంద్రం ఏర్పాటు చేశారు. కాలక్రమేణా శ్రీగ్రామస్థాయి నుంచి నగర పాలక సంస్థ స్థాయికి చేరింది. రాష్ట్ర విభజన అనంతరం నేడు మహానగరంగా రూపొందింది. జనాభా కూడా 12వేల నుంచి 12లక్షలు దాటారు. ఆనాడు బ్రిటీషు పాలకులు ఏర్పాటు చేసిన తాలూకా కేంద్రమే దిక్కయింది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తాలూకా వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ మండలాల వ్యవస్థను రూపొందించారు. జనాభాను బట్టి నియోజకవర్గాల్లో కనీసం మూడు మండలాలు ఏర్పాటు చేశారు. అప్పట్లో విజయవాడ నగరంలో మూడు నియోజకవర్గాలకు మూడు మండలాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.



కొత్తగా మండలాలు, జనాభా, ప్రాంతాలు ఇవే ...

విజయవాడలో తూర్పు, మధ్య, ఉత్తర, పశ్చిమ మండల రెవెన్యూ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు.

తూర్పు మండలం

21.77 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విభజించారు. పటమట, మొగల్రాజపురం, గుణదల ప్రాంతాలు ఉంటాయి. కార్పొరేషన్‌కి సంబంధించి 1, 2, 3, 4, 6, 7, 8, 9, 10, 11, 12, 14 మున్సిపల్ డివిజన్లు తూర్పుమండలం పరిధిలోకి వస్తాయి. మొత్తం జనాభా 2,31,72 మంది, మొత్తం 12 డివిజన్లలలో ఎస్సీలు 2,343, ఎస్టీలు 2,420, బీసీ, ఓసీలు కలిపి 2,05,874 మంది ఉంటారు. మాచవరం, పటమట పోలీసుస్టేషన్లు దీని పరిధిలో ఉన్నాయి.

మధ్య మండలం

12.86 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. ప్రధానంగా గాంధీనగర్ ప్రాంతం ఉంటుంది. 13, 14, 15, 16, 17, 18, 19, 21, 22, 23, 24, 36, 40, 41, 42, 43, 44, 48, 50 మున్సిపల్ డివిజన్లు ఉన్నాయి. ఈ మండలంలో మొత్తం జనాభా 2,63,943 ఉంది. వీరిలో ఎస్సీ జనాభా 35,210, ఎస్టీలు 4,046 మంది, ఓసీ, బీసీలు 2,24,687 మంది ఉన్నారు. గవర్నర్‌పేట, సూర్యారావుపేట, కృష్ణలంక పోలీసుస్టేషన్లు దీని పరిధిలో ఉంటాయి.

ఉత్తర మండలం

13.22 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తారు. ఈ మండల కేంద్ర అజిత్‌సింగ్ నగర్‌లో ఏర్పాటు చేస్తారు. మండల జనాభా 2,06,406 ఉంది. ఎస్సీలు 19,334, ఎస్టీలు 3, 955, ఓసీ, బీసీలు 1,83,117 మంది ఉన్నారు. అజిత్‌సింగ్‌నగర్, ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం, విజయవాడ గ్రామీణ పోర్షన్ కొంత, 5, 20, 45, 46, 47, 49 (పార్ట్) 51, 52 (పార్ట్), 53, 54, 55, 56, 57, 58, 59 (పార్ట్), కలిపి మొత్తం 15 మున్సిపల్ డివిజన్లు ఉన్నాయి.

పశ్చిమ మండలం

12.12 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. మండల కేంద్రం భవానీపురంలో ఏర్పాటు చేశారు. భవానీపురం, విద్యాధరపురం, విజయవాడ టౌన్‌ఫోర్షన్‌లో కొంత భాగం దీంట్లో ఉన్నాయి. 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 37, 38, 39 49(పార్ట్) 52 (పార్ట్), మొత్తం 16 మున్సిపల్ డివిజన్లు ఉన్నాయి. మండల జనాభా 3,02,076 ఉంది. ఎస్సీలు 18,568, ఎస్టీలు 4.502, ఓసీ, బీసీ జనాభా 2,79,006 ఉన్నారు. వన్‌టౌన్, టుటౌన్ పోలీసుస్టేషన్లు దీని పరిధిలోకి వస్తాయి.

6న రాహత్ నిర్విరామ గీతాలాపన


మల్లాది రాహత్

విజయవాడ కల్చరల్: కొచ్చర్లకోట చారిటబుల్ ట్రస్ట్, కళామంజరి సాంస్కృతిక సంస్థ సంయుక్త సహకారంతో మాల్లాది రాహత్ సుమారు 7.30 గంటలసేపు గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారిక నమోదు కోసం నిర్విరామ గీతాలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాహత్ తల్లిదండ్రులు మల్లాది అనిల్‌కుమార్, శిరీష బుధవారం సాక్షికి వివరించారు. గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ గుర్తించాలంటే ముందుగా కార్యక్రమం అధికారికంగా గుర్తించాల్సి ఉంటుందని వివరించారు. కార్యక్రమం 6వ తేదీ ఉదయం 11 గంటలకు గాంధీనగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని వివరించారు. 105 భాషలలో, 105 గీతాలను రాహత్ ఆలపిస్తాడని తెలిపారు. గతంలో పలు ఛానల్స్ నిర్వహించిన పాటల పోటీలలో విజయం సాధించాడని వివరించారు. రాహత్ స్థానిక నిర్మలా స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడని ముగింపు కార్యక్రమంలో మంత్రి భూమా అఖిలప్రియ, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొంటారని వివరించారు.

అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో జీఈసీ విద్యార్థికి బంగారు పతకం


గోల్డ్ మెడలిస్ట్ రామ్‌శివను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రబాబు

గుడ్లవల్లేరు : అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ చదువుతున్న విద్యార్థి పి.రామ్‌శివ బంగారు పతకాన్ని సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్రబాబు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మలేషియాలో డిసెంబరు 22నుంచి 25వ తేదీ వరకు జరిగిన ఏషియన్ స్టూడెంట్ ఒలింపిక్ పోటీల్లో భాగంగా భారతదేశం తరపున తలపడిన జట్టులో రామ్‌శివ కబడ్డీ ఆడినట్లు చెప్పారు. శ్రీలంక, బంగ్లాదేశ్, మలేషియా జట్లపై గెలుపొంది విజేతగా నిలిచినట్లు పేర్కొన్నారు. విజేతతోపాటు అతనికి శిక్షణ ఇచ్చిన పీడీలు ఎం.శివశంకర్, లావణ్య, జి.సుధాకర్‌ను కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణ, సహ కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్, డైరెక్టర్ డాక్టర్ పి.నాగేశ్వరరెడ్డి, అడ్వైజర్ డాక్టర్ ఎస్.ఆర్.కె.రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

వ్యాసరచన పోటీల్లో సెయింట్‌జాన్స్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులు జాహ్నవిదేవి, కృష్ణహాస

గన్నవరం: జాతీయ స్థాయి వ్యాసరచన పోటీల్లో స్థానిక వీఎస్ సెయింట్‌జాన్స్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ బాలశౌరి చెప్పారు. విద్యార్థుల అభినందన సభ బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ పెట్రోలియం, నాచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ పెట్రోలియం కన్జర్వేషన్ రీసెర్చ్ అసోసియేషన్, సీబీఎస్ఈ సంయుక్తంగా పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించినట్లు చెప్పారు. పోటీల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా తెలుగు ద్వితీయ భాషగా చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. పోటీల్లో తమ పాఠశాలకు చెందిన అల్లు జాహ్నవిదేవి ప్రథమ స్థానం, నర్రా కృష్ణహాస ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. జాహ్నవిదేవి ఈనెల 16న న్యూఢిల్లీలో కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ నుంచి బహుమతి అందుకోనున్నట్లు వివరించారు. అంతేకాకుండా సింగపూర్ పర్యటనకు ఎంపికైనట్లు తెలిపారు. నర్రా కృష్ణహాసకు రూ.20 వేలు, ల్యాప్‌టాప్ అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జేసురాజు, బ్రదర్ జిమ్మికురియోకోస్, సిస్టర్ బిమ్లా పాల్గొన్నారు.

పండుగల నేపథ్యంలో ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్(విజయవాడ): పండుగల నేపథ్యంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ డివిజన్ ఇన్‌చార్జ్ పీఆర్వో జే.వి.ఆర్కే.రాజశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి–విశాఖపట్నం(07487) ప్రత్యేక రైలు జనవరి 7, 14, 21, 28, ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో రాత్రి 10.30 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.45గంటలకు విశాఖపట్నం చేరుతుంది. విశాఖపట్నం–తిరుపతి(07488) ప్రత్యేక రైలు జనవరి 8, 15, 22, 29, ఫిబ్రవరి 5, 12, 19, 26 తేదీల్లో రాత్రి 7.20కు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.10కు తిరుపతి చేరుతుంది. కాచిగూడ–విశాఖపట్నం(07016) ఫిబ్రవరి 6, 13, 20, 27 సాయంత్రం 6.45కు కాచిగూడలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.50గంటలకు విశాఖపట్నం చేరుతుంది. విశాఖపట్నం–తిరుపతి(07479) ప్రత్యేక రైలు ఫిబ్రవరి 7, 14, 21, 28 తేదీల్లో రాత్రి 7.05గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.25గంటలకు తిరుపతి చేరుతుంది. తిరుపతి–కాచిగూడ(07146) ప్రత్యేక రైలు జనవరి 8, 15, 22, మార్చి 1వ తేదీల్లో సాయంత్రం 5 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6.30గంటలకు కాచిగూడ చేరుతుంది. హైదరాబాద్–విశాఖపట్నం(07148) ప్రత్యేక రైలు జనవరి 10, 12 తేదీల్లో సాయంత్రం 5.45గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మరుసటి ఉదయం 8.15కు విశాఖపట్నం చేరుతుంది. విశాఖపట్నం–హైదరాబాద్(07147) ప్రత్యేకరైలు జనవరి 11, 13 తేదీలలో సాయంత్రం 6.50గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.45కు హైదరాబాద్ చేరుతుంది. సికింద్రాబాద్–దర్భంగా(07007) ప్రత్యేక రైలు ఫిబ్రవరి 3, 6, 10, 13, 17, 20, 24, 27, మార్చి 3, 6, 10, 13, 17, 20, 24, 27, 31 తేదీల్లో రాత్రి 10 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి రెండవ రోజు మధ్యాహ్నం 1.45గంటలకు దర్భంగా చేరుతుంది. దర్భంగా–సికింద్రాబాద్(07008) ప్రత్యేక రైలు ఫిబ్రవరి 6, 9, 13, 16, 20, 23, 27, మార్చి 2, 6, 9, 13, 16, 20, 23, 27, 30, ఏప్రిల్ 3వ తేదీల్లో తెల్లవారుజామున 5 గంటలకు దర్భంగాలో బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10.10గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. ఈ ప్రత్యేక రైళ్లు వయా విజయవాడ మీదుగా రాకపోకలు సాగిస్తాయని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని పీఆర్వో తెలిపారు.

నేడు పరిశోధన అంశాలపై చర్చ

కోనేరుసెంటర్(మచిలీపట్నం): కృష్ణా విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగంలో పీహెచ్‌డీ పరిశోధకుడి వైవాను గురువారం నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ మీడియా రిలేషన్స్ అండ్ లైజనింగ్ డైరెక్టర్ డాక్టర్ సీఎం వినయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ సినిమాపై గ్లోబలైజేషన్ ప్రభావం, ఎంపిక చేసిన తెలుగు సినిమాలపై అధ్యయనం అనే అంశంపై పరిశోధన పూర్తిచేసిన జె.జనార్ధన్ తన పరిశోధన విషయాలను నిపుణుల సమక్షంలో చర్చిస్తారన్నారు. ఉదయం 10 గంటలకు మెయిన్ క్యాంపస్‌లో జరిగే ఈ సమావేశానికి విషయనిపుణులుగా శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ సంచాలకులు ఆచార్య వి సత్తిరెడ్డి, కృష్ణా విశ్వవిద్యాలయ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య డీవీఆర్ మూర్తి అతిథులుగా హాజరవుతారన్నారు. సమావేశానికి విద్యార్థులు, అధ్యాపకులు, జర్నలిజం విభాగాధిపతులు హాజరుకావాలని ఆయన కోరారు.

4,270 టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ : స్థానిక ఏఎంసీ ఆవరణలో ఏర్పాటుచేసిన మిర్చి కొనుగోలు కేంద్రానికి వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు బుధవారం 5,463 టిక్కీలు అమ్మకానికి తీసుకు రాగా 4,270 టిక్కీలను వ్యాపారులు కొనుగోలు చేశారు. అత్యధిక ధర రూ.8,600 పలుకగా, అత్యల్ప ధర రూ.3,900 పలికింది. మొత్తం 80 మంది రైతులు మిర్చిని తీసుకురాగా వారిలో 65 మందికి చెందిన మిర్చిని వ్యాపారులు కొనుగోలు చేశారు. కొనుగోళ్ల కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన 18 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

Portal Updates:
www.sakshieducation.com
➔ Current Affairs (EM) September, October & November PDFs
➔ Air Force Common Admission Test 2017 Notification Details
➔ AP & TS Tenth and Inter Material and Model Papers Available

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
కృష్ణాజిల్లా | గురువారం | జనవరి | 4 | 2018

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to vidya@sakshi.com

‘ఉమ్మెత్త’ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని ‘హైలస్’ అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని ‘వల్కలం’అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని ‘దవ్వ’ అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని ‘గ్లామెరూలస్’ అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను ‘యురేమియ’ అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే ‘హిమోడయాలసిస్’ అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో ‘స్కోపాలమైన్’ అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.


జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.
కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి



జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్ర్తోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS



BANK
POs, Clerks
Special
Reasoning

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, ***Subject Expert***

Key & Explanation


1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. ***Ans:*** 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. ***Ans:*** 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / S^+
∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. ***Ans:*** 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

- పంటల అవశేషాలను తగలబెడితే పోషకాల అసమతుల్యత
- పై పొరలలో పోషకాలు నింపటానికి మల్చింగ్ తప్పనిసరి
- రాష్ట్రస్థాయి రైతుల శిక్షణలో ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్

ప్రకృతి వ్యవసాయంతోనే

రైతులకు మేలు





మాట్లాడుతున్న సుభాష్ పాలేకర్ | శిక్షణకు హాజరైన రైతులు

ఏఎన్‌యూ : ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు మంచి భవిష్యత్ ఉందని ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ పేర్కొన్నారు. గుంటూరులోని ఏఎన్‌యూ ఎదురుగా బైబిల్ ప్రాంగణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి రైతుల శిక్షణ కార్యక్రమంలో నాలుగో రోజు బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 1988 నుంచి 2000 సంవత్సరం వరకు జరిగిన పరిశోధనల్లో భూమి పై పొరలలో కంటే లోతుకు వెళ్లే కొద్ది ఎక్కువ పోషకాలు ఉన్నట్లు తేలిందన్నారు. లోపలి పొరలలోని పోషకాలను మొక్కలకు అందించటానికి ప్రకృతి వ్యవస్థ చక్కగా ఉపయోగపడుతుందని వివరించారు. పంటల అవశేషాలను తగలబెట్టడం వలన పోషకాల సమతుల్యత దెబ్బతిని తర్వాత వేసే పంటలకు పోషకాలు అందకుండా పోతాయన్నారు. అందువల్లే పంటలకు రైతులు ఎరువులు, మందులు వాడుతున్నారని, దీనివలన భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోతోందని స్పష్టం చేశారు. మరోవైపు ఈ అవశేషాలను, సేంద్రియ వ్యవసాయం కోసం ఉపమోగించే పదార్థాల వాడకం వల్ల నేలలోని పోషకాలు దెబ్బ తింటాయన్నారు. కాబట్టి నేలలోని పోషకాల సమతుల్యత కోసం, పంటల అవశేషలన్నీ కేవలం 'మల్చింగ్' (అఛ్ఛాదన) రూపంలో మాత్రమే వినియోగించాలని సూచించారు. కంపోస్టు, వర్మీ కంపోస్టు, బయో, నాడేడ్ కంపోస్టును వాడకూడదని స్పష్టం చేశారు. పై పొరలలో పోషకాలు నింపటానికి మల్చింగ్ (అచ్ఛాదన) తప్పనిసరి అని పేర్కొన్నారు. ద్రౌపతి వంటి భూమాతకు చీర వంటిది మల్చింగ్ అని వర్ణించారు. ఎవరైతే పంటల అవశేషాలను తగలబెడతారో వారిని దుర్యోధనుడితో పోల్చారు. పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం చేసేవారిని సాక్షాత్తూ శ్రీకృష్ణ భగవంతుడు వంటివారుగా పేర్కొన్నారు. ఈ శిక్షణలో వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరి జవహర్‌లాల్, జాయింట్ కలెక్టర్–2 ముంగా వెంకటేశ్వరరావు, జేడీఏ విజయభారతి, డీడీలు రామలింగయ్య, తిరుపతయ్య, ఏడీలు ఫయాజ్ అహ్మద్, హైమావతి, జగన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

హోరాహోరీ పోరులో ప్రకాశం జిల్లా జట్టుపై కృష్ణా జిల్లా జట్టు విజయం



తలపడుతున్న కృష్ణా, ప్రకాశం జిల్లాల క్రీడాకారులు

మైలవరం : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని, క్రీడాకారులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర ఔన్నత్యాన్ని ఇతర రాష్ట్రాల్లో తెలియజేయాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి బాలిరెడ్డి అన్నారు. మైలవరం డాక్టర్ హనిమిరెడ్డి స్టేడియంలో ప్రారంభమైన 3వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్‌లను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల మధ్య సోదరభావాన్ని పెంపొందించాలన్నారు. ప్రతిభతో గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం వైస్ ప్రెసిడెంట్ డి. జగన్నాథరెడ్డి, కార్యదర్శి మలిరెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. ముందుగా అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 13కుగాను 10 జిల్లాల క్రీడాకారులు మాత్రమే పాల్గొన్నారు. రెండవ రోజు బుధవారం కడప, తూర్పు గోదావరి జిల్లాల మధ్య జరిగిన పోటీలో కడప 1–0 గోల్‌తో విజయం సాధించింది. నెల్లూరు, పశ్చిమ గోదావరి మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా మిగిలింది.

కృష్ణా జిల్లా ప్రకాశం జిల్లా మధ్య హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జిల్లా ప్రకాశంపై 1–0 గోల్‌తో విజయం సాధించింది. చిత్తూరు జిల్లా కర్నూల్‌పై 2–1 గోల్స్‌తో విజయం సాధించింది, తూర్పు గోదావరి జిల్లా గుంటూరు జిల్లాపై 2–1 గోల్స్‌తో విజయం సాధించింది, నెల్లూరు జిల్లా తూర్పు గోదావరి జిల్లాపై 1–0 గోల్‌తో విజయం సాధించింది.

అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్

- రూ.4 లక్షల విలువైన బంగారం, నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రామాంజనేయులు

మంగళగిరి రూరల్ : మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓ అంతర్ జిల్లా ఘరానా దొంగ వివరాలను నార్త్ జోన్ డీఎస్పీ గోగినేని రామాంజనేయులు వెల్లడించారు. ఇంటికి గడియ పెట్టకుండా, ఆదమరిచి ఉన్న గృహాలను టార్గెట్ చేస్తూ పలు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడిన షేక్ షాన్వాజ్ అలియాస్ శాన్మాస్‌ను మంగళగిరి పోలీసులు చాకచక్యంగా పట్టుకొన్నారు. అతను మంగళగిరి పట్టణంలో డిసెంబర్ 28న వివిధ ప్రాంతాలలో, ఒకేరోజు రెండు గృహాలలో బంగారం, నగదు చోరీ చేశాడు. డిసెంబర్ 30న ఓ ఇంటిముందు పార్క్ చేసి ఉన్న బైక్‌ను దొంగిలించాడు. గుంటూరు సీసీఎస్ పోలీసుల గాలింపు చర్యల్లో భాగంగా తాడేపల్లి పట్టణ పరిధిలోని పోలకంపాడులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.1,70,000 నగదు, 88 గ్రాముల బంగారం, 5 తులాల వెండి, రెండు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ సీఐలు షేక్ అబ్దుల్ అజీజ్, టీవీ రత్నస్వామి, ఎస్‌ఐలు సుబ్బారావు, షేక్ అబ్దుల్ అలీం, మంగళగిరి పట్టణ సీఐ హరికృష్ణ, ఎస్ఐ బాలకృష్ణ, క్రైం సిబ్బంది సాంబశివరావు, కె.దాలినాయుడులను డీఎస్పీ అభినందించారు.

సత్తా చూపిన క్రీడాకారులకు అభినందనలు





జాతీయస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పతకాలు సాధించిన ఏపీ బాల, బాలికల జట్టు సభ్యులను సత్కరించిన శాప్ ఎండీ బంగార్రాజు, ఓఎస్‌డీ రామకృష్ణ, తదితరులు

- 5న 'జన్మభూమి'లో సీఎం ఎదుట బాల్ బ్యాడ్మింటన్ ప్రదర్శన
- 'శాప్' ఎండీ ఎన్.బంగారురాజు

విజయవాడ స్పోర్ట్స్ : జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో బాల్ బ్యాడ్మింటన్ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఎండీ ఎన్.బంగారురాజు తెలిపారు. స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బుధవారం బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల అభినందన సభ జరిగింది. గతనెల 26 నుంచి 30వ తేదీ వరకు భువనేశ్వర్‌లో జరిగిన 37వ జాతీయ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ జట్ల సభ్యులను శాప్ ఎండీ బంగారురాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాప్ ఎండీ బంగారురాజు మాట్లాడుతూ, విజేతలుగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టుకు రూ.లక్ష, రన్నరప్‌గా నిలిచిన బాలికల జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం నుంచి క్రీడలకు పూర్తి సహకారం లభిస్తోందని చెప్పారు.

బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు హరియాణాలో జరగనున్న 63వ జాతీయ స్కూల్ గేమ్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ, ఏపీ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.వెంకట్రావ్, ఉపాధ్యక్షుడు సింగరాజు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి వెయిట్ లిఫ్టర్లకు పతకాలు



విజేతలను అభినందిస్తున్న మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, షేక్ సంధాని

మంగళగిరి రూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని ఫిట్ జోన్‌లో శిక్షణ పొందుతున్న పలువురు వెయిట్ లిఫ్టర్లు పతకాలు సాధించారు. హైదరాబాద్‌లో డిసెంబర్ 23 నుంచి 28 వరకు జరిగిన అండర్ 17, అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో పతకాలు గెలుపొందినట్లు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 17 విభాగంలో షేక్ సాదియా అల్‌మాస్, పురుషుల విభాగంలో పి.భరత్ బంగారు పతకాలు సాధించారని తెలిపారు. అలాగే, అండర్ 19 విభాగంలో గండికోట కృష్ణబాబు, గండికోట శ్రీహరి కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వీరిని బుధవారం మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, అండర్ 17 స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రటరీ వైవీ చిరంజీవి, అండర్ 19 స్కూల్స్ గేమ్స్ జిల్లా సెక్రటరీ టీటీకే ప్రసాద్, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ సంధాని, సెక్రటరీ గుమ్మడి పుల్లేశ్వరరావు తదితరులు అభినందించారు.

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి




F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

ఉత్సాహంగా సాక్షి పండుగ సంబరాలు

- 11వ డ్రా విజేత కళానికేతన్ కస్టమర్
- కానూరులోని సంతోష్ మారుతీలో డ్రా నిర్వహణ
- డ్రా తీసి విజేతను ఎంపిక చేసిన పదో డ్రా విజేత
- ఈ నెల 6 వరకు సాక్షి పండుగ సంబరాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): 'సాక్షి' పండుగ సంబరాలు ఖాతాదారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. పండుగ సంబరాల్లో కస్టమర్లు అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రతి రోజు ఎప్పుడు డ్రా తీస్తారా అని ఎదురు చూస్తున్నారు. సాయం సంధ్య వేళ ఆహ్లాద భరితమైన వాతావరణంలో కస్టమర్ల కరతాళ ధ్వనుల మధ్య బుధవారం 11వ డ్రా కానూరులోని సంతోష్ మారుతీ షోరూమ్‌లో నిర్వహించారు. పదో డ్రా విజేత ఎస్.రామకృష్ణ డ్రా తీసి బంపర్ ప్రైజ్ విజేతను ఎంపిక చేశారు. కళానికేతన్ కస్టమర్ ఎం.ఆదిశేషు విజేతగా నిలిచి రూ.లక్ష బహుమతి గెలుపొందారు. అనంతరం ఆ షోరూమ్ సేల్స్ మేనేజర్ పి. శ్రీనివాస్, మొదటి కన్సొలేషన్ విజేతను ఎంపిక చేయగా, ట్రూ వాల్యూ మేనేజర్ బాషా డ్రా తీసి రెండో కన్సొలేషన్ విజేతను ఎంపిక చేశారు. అనంతరం పలువురు కస్టమర్‌లు డ్రా తీసి ముగ్గురు కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. ఎంతో ఉత్సాహభరితంగా సాగిన ఈ డ్రాలో షోరూమ్ సిబ్బందితో పాటు, కస్టమర్లు పాల్గొన్నారు.



అశోక్ నగర్ మారుతి హోండాలో జరిగిన సాక్షి సంబరాల్లో లక్కీడ్రా తీస్తున్న ఎస్.రామకష్ణ

11వ డ్రా విజేతలు వీరే..

కానూరులోని సంతోష్ మారుతీ షోరూమ్‌లో నిర్వహించిన పండుగ సంబరాలు 11వ డ్రాలో కళానికేతన్ కస్టమర్ బంపర్ బహుమతి విజేతగా ఎం.ఆదిశేషు రూ.లక్ష నగదు బహుమతి గెలుపొందగా, థారాస్ కస్టమర్ కె.అజయ్‌కుమార్ మొదటి కన్సోలేషన్‌లు, కళానికేతన్ కస్టమర్ సుధ రెండో కన్సోలేషన్‌ను, సంతోష్ ఆటోమోటార్స్ కస్టమర్ నరేంద్ర మూడో కన్సోలేషన్‌ను గెలుపొందారు. లక్ష్మీవైభవ్ కస్టమర్ డి.శ్రీనివాసరావు నాలుగో కన్సోలేషన్ బహుమతి గెలుపొందగా, థారస్ మొబైల్స్ కస్టమర్ ఐదో కన్సోలేషన్ బహుమతికి ఎంపికయ్యారు.

స్పాన్సర్స్ వీరే

'సాక్షి' పండుగ సంబరాల్లో ప్రధాన స్పాన్సర్‌గా సోనోవిజన్ వ్యవహరిస్తుండగా, సపోర్టెడ్ బైగా కళానికేతన్, పవర్డ్ బైగా బిగ్‌సీ మొబైల్స్ వారు వ్యవహరిస్తున్నారు. కో స్పాన్సర్స్‌గా రాధామాధవ్ టయోటా, థారాస్, రాపోర్టు షూ కంపెనీ, మారుతీ సుజికీకి చెందిన మిత్రా ఆటో ఏజెన్సీస్, వరుణ్ మోటార్స్, సంతోష్ మోటార్స్ వ్యవహరిస్తున్నారు. గిఫ్ట్ స్పాన్సర్స్‌గా ట్విల్స్, దుర్గా మెగా ఫర్నిచర్ మార్ట్, నిత్యం వంటనూనెలు, సెల్‌కాన్ మొబైల్స్, వైట్ హౌస్ ఉన్నాయి.

కార్యక్రమంలో 'సాక్షి' డీజీఎం (యాడ్స్) బి.రంగనాథ్, యాడ్స్ మేనేజర్‌లు జేఎస్ ప్రసాద్ పాల్గొన్నారు. కాగా డిసెంబరు 23న ప్రారంభమైన పండుగ సంబరాలు జనవరి 6వ వరకు కొనసాగనున్నాయి. ఈ సంబరాల్లో పాల్గొంటున్న షోరూమ్‌లో కొనుగోలు దారులకు ఇచ్చిన కూపన్‌ల ఆధారంగా ప్రతిరోజూ డ్రా నిర్వహిస్తున్నారు.

ఫేక్ కాల్ అనుకున్నా..



నాకు ఫోన్ చేసి రూ.లక్ష బహుమతి పొందారని చెప్పడంతో తొలుత ఫేక్‌కాల్‌గా భావించా. అనంతరం 'సాక్షి' నుంచి ఫోన్ చేస్తున్నాం. మీరు సోనోవిజన్‌లో ఏమైనా కొన్నారా అని అడగడంతో పాటు, కూపన్ నంబరు కూడా చెప్పడంతో అప్పుడు నమ్మకం కుదిరింది. అనంతరం సోనోవిజన్ షోరూమ్ నుంచి కూడా ఫోన్ చేసి చెప్పారు. రూ.లక్ష నగదు బహుమతి గెలిచినట్లు చెప్పడంతో చాలా సంతోషం వేసింది. ఇప్పుడు మళ్లీ డ్రా తీసి మరో విజేతను ఎంపిక చేయడం చాలా బాగుంది. ఇంత పారదర్శకంగా డ్రా నిర్వహిస్తారని ఊహించలేదు.

–ఎస్.రామకృష్ణ, పదో డ్రా విజేత

మంచి కార్యక్రమం..



నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల వేళ సాక్షి పండుగ సంబరాలు జరుపుకోవడం అభినందనీయం. నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ సంబరాల్లో విజయవంతంగా కొనసాగుతున్నారు. పదిహేను రోజుల పాటు డ్రా నిర్వహించి, ప్రతిరోజూ రూ.లక్ష బహుమతితో పాటు, కన్సొలేషన్ బహుమతులు అందిస్తూ కస్టమర్స్‌లో ఉత్సాహం నింపుతున్నారు.

– పి.శ్రీనివాస్, సేల్స్ మేనేజర్, సంతోష్ ఆటోమోటార్స్ షోరూమ్

తప్పులను కప్పిపుచ్చుకునేందుకే

రైతులపై కేసులు : ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి కోర్టు వద్ద విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకుని.. రాజధాని నిర్మాణానికి భూములివ్వని రైతులపై కక్ష సాధింపు చర్యగా తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ధ్వజమెత్తారు. పెనుమాక సీఆర్‌డీఏ అధికారులతో రైతులపై బలవంతపు కేసులు బనాయించారని మండిపడ్డారు. రైతులపై పెట్టిన కేసులకు సంబంధించి బుధవారం మంగళగిరి కోర్టు వాయిదాకు హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా బహుళ పంటలను పండే భూమిని కాంక్రీట్ జంగిల్‌గా మారుస్తున్న సీఎం తన ఆగడాలను ఎండగడుతున్న రైతులు, ప్రజాప్రతినిధుల మీద అధికారులపై ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసులు పెట్టించారని దుయ్యబట్టారు. పెనుమాకలో గత ఏడాది జూన్ 27న రైతుల నుంచి అభిప్రాయ సేకరణ సందర్భంగా.. చట్టప్రకారం కోర్టు విధించిన స్టేను అమలుచేస్తూ మినిట్స్ బుక్ రాయాలని రైతులు కోరారని, అయితే అధికారులు మినిట్స్‌బుక్ రాయలేదని, దీంతో రైతులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుందని చెప్పారు. భయపడిన రైతులు తనను ఆశ్రయించారని వివరించారు. తాను వెళ్లి అడిగినా సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్ సమాధానం చెప్పకుండా ఫోన్‌లో మాట్లాడుతూ ఉండడంతో ఆగ్రహించిన రైతులు బారికేడ్లు తోసివేశారన్నారు. దీంతో అధికారులు రైతులపై కేసు పెట్టారని ఆర్కే వివరించారు. మధ్యాహ్నం రెండుగంటలకు ఘటన జరిగితే.. రాత్రి 9 గంటలకు ప్రభుత్వ ఒత్తిడితో కేసు పెట్టారని చెప్పారు. రాజధానిలో రైతులకు న్యాయం జరిగే వరకూ కోర్టులను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కోర్టుకు హాజరైన వారిలో దంటు బాలాజీరెడ్డి, కళ్ళం సాంబిరెడ్డి, మేకా దామేశ్వరరెడ్డి, పోలిశెట్టి సాంబశివరావు, కళ్ళం ప్రకాష్‌రెడ్డి, కాసు నర్సిరెడ్డి, మేకా రంగారెడ్డి, మేకా అంజిరెడ్డి, బొక్కా ప్రసన్నకుమార్, మన్నం హనుమంతరావు ఉన్నారు.

విమానాశ్రయంలో రివాల్వర్ కలకలం?

గన్నవరం: విమానాశ్రయంలో బుధవారం రివాల్వర్ కలకలం సృష్టించింది. ఓ ప్రయాణికుడి బ్యాగ్‌లో రివాల్వర్ ఉండడం చెక్‌ఇన్ కౌంటర్‌లో తనిఖీ సిబ్బంది గమనించారు. దీంతో సదరు ప్రయాణికుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని సదరు రివాల్వర్ అకారంలో ఉన్న వస్తువును స్వాధీనం చేసుకున్నారు. వివరాలు.. పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన ఓ యువకుడు మహారాష్ట్రలోని పుణేలో ఎంబీఏ చదువుతున్నాడు. విజయవాడ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానంలో హైదరాబాద్ మీదుగా పుణే వెళ్లేందుకు ఇక్కడికి వచ్చారు. డిపార్చర్‌లో బోర్డింగ్ పాస్ తీసుకున్న యువకుడు చైక్ ఇన్ విభాగంలోకి వెళ్తుండగా భద్రత విభాగం బ్యాగ్‌ను తనిఖీ చేశారు. స్కానింగ్‌లో బ్యాగ్‌లో రివాల్వర్ ఆకారంలో వస్తువు ఉండడంతో అతడిని అక్కడే నిలుపుదల చేశారు. సదరు వస్తువును స్వాస్వాధీనం చేసుకున్న పోలీస్ నిర్ధారణ నిమిత్తం అధికారులు విజయవాడ కమిషనరేట్‌లోని ప్రత్యేక విభాగానికి పంపించారు. సదరు యువకుడిని అదుపులోకి తీసుకుని ఎయిర్‌పోర్టులోని లాంజ్‌లో ఎయిర్‌పోర్టు ఏసీపీ ఆర్. శ్రీనివాస్, ఈస్ట్ జోన్ ఏసీపీ విజయభాస్కర్, గన్నవరం సీఐ శ్రీధర్‌కుమార్, ఎస్పీఎఫ్‌కు చెందిన అధికారులు విచారణ చేపట్టారు. అయితే చిన్నపిల్లలు ఆడుకునే టాయ్ రివాల్వర్‌గా సదరు యువకుడు తెలిపారు. నాలుగో తరగతి చదువుకునేటప్పుడే రాజస్థాన్‌లో రూ.600లకు కొనుగోలు చేసినట్లుగా చెబుతున్నాడు. ప్రయాణ హడావుడిలో ఆ వస్తువును తనకు తెలియకుండా బ్యాగ్‌లో పెట్టుకువచ్చినట్లు వివరించాడు. పోలీసులు మాత్రం ఐరన్‌తో తయారు చేసిన రివాల్వర్‌గా ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఆ రివాల్వర్‌ను నిర్ధారించే వరకు సదరు యువకుడిని తమ అదుపులోనే ఉంచనున్నట్లు పోలీస్ అధికారులు చెబుతున్నారు.

మద్యం తాగిన ప్రయాణికుడు..

ఎయిరిండియా విమానంలో న్యూఢిల్లీ వెళ్లేందుకు మరో వ్యక్తి పూటుగా మద్యం తాగి ఎయిర్‌పోర్టుకు రావడంతో భద్రత అధికారులు అడ్డుకున్నారు. తాగిన మైకంలో ఉన్న ఆ యువకుడి వలన ప్రయాణికులకు ఇబ్బంది కలగవచ్చనే అనుమానంతో ఆతడికి బోర్డింగ్ పాస్ ఇచ్చేందుకు ఎయిరిండియా అధికారులు నిరాకరించారు. దీంతో అతడు వెనుదిరిగాడు.

పుస్తక మహోత్సవంలో ఉద్రిక్తత

- స్కైబాబాను అడ్డుకున్న పుస్తక ప్రియులు
- వివాదంతో పుస్తకావిష్కరణ రద్దు చేసిన నిర్వాహకులు
- తెలంగాణ, ఆంధ్ర మద్దతుదారులు మధ్య తోపులాట
- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు



స్కైబాబా బృందాన్ని అడ్డుకుంటున్న దృశ్యం



కారుపై దాడికి ప్రయత్నిస్తున్న స్థానికులు

వన్‌టౌన్ (విజయవాడపశ్చిమం): విజయవాడ పుస్తక మహోత్సవంలో తొలిసారిగా ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పుస్తకావిష్కరణకు హాజరైన తెలంగాణ సాహితీవేత్త స్కైబాబా, ఆయన బృందాన్ని సమైక్యవాదులు అడ్డుకున్నారు. పుస్తక మహోత్సవంలో భాగంగా సివీ సాహిత్య వేదికపై రాత్రి తెలంగాణ సాహితీవేత్త స్కైబాబా రచించిన 'మొఖామి' పుస్తకావిష్కరణ నిర్వహించాల్సి ఉంది. స్కైబాబా వస్తున్నారన్న విషయం తెలుసుకున్న పలువురు సమైక్యవాదులు, టీడీపీ నాయకులు గన్నె వెంకటనారాయణప్రసాద్, కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ తదితరులు పుస్తకమహోత్సవ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆరు గంటల నుంచి పుస్తక మహోత్సవ వేదిక వద్ద నినాదాలు ఇస్తూ స్కైబాబా కోసం ఎదురు చూశారు. విషయం తెలుసుకున్న పుస్తక మహోత్సవ సమన్వయకర్త ఎమోస్కో విజయకుమార్, సొసైటీ గౌరవాధ్యక్షుడు డి.అశోక్ చేరుకుని వారితో మాట్లాడారు.

పుస్తకావిష్కరణ రద్దు..

తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో స్కైబాబా రాసిన కవిత్వంలో ఆంధ్రులను, తెలుగు తల్లిని బూతులు తిడుతూ రాశారని చెప్పారు. కృష్ణానదిలో మూత్రం పోస్తానంటూ పిచ్చిపిచ్చి రాతాలు రాశారని పేర్కొన్నారు. సమైక్యాంధ్ర అంటే అడగకుండానే తన్నండి అంటూ రాసిన వ్యక్తిని పుస్తక మహోత్సవానికి ఎలా అనుమతిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. దీంతో సొసైటీ నిర్వాహకులు వారికి సర్ది చెప్పి ఆ పుస్తకావిష్కరణ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

పుస్తకావిష్కరణ రద్దు అప్రజాస్వామికం...

అదే సమయంలో అక్కడకు చేరుకున్న స్కైబాబా, ఆయన బృందం నినాదాల ఇవ్వటం ప్రారంభించింది. పుస్తకావిష్కరణను రద్దు చేయటం అప్రజాస్వామికమంటూ నినాదాలు చేయటంతో సమైక్యవాదులంతా వారిని చుట్టుముట్టి జై తెలుగుతల్లి అంటూ నినాదాలిచ్చారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు స్కైబాబా, అనుచరులను బలవంతంగా పుస్తకమహోత్సవ ప్రాంగణం నుంచి బయటికి తీసుకెళ్లారు. అదే సందర్భంలో సమైక్యవాదులను సైతం మరోవైపు తీసుకువెళ్లే ప్రయత్నం చేశారు. స్కైబాబా బృందం పుస్తక మహోత్సవం బయట కూడా తమ వాదనను వినిపించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అక్కడి నుంచి కారులో తరలించారు.

పెరటి సాగు భలే..


నాందేడ్ ముదురు ఎరుపు అరటికాయ గెల


వంగమొక్కలు (ఇన్‌సెట్‌లో) నవనవలాడుతున్న పెద్ద గుత్తి వంకాయ

రోజులు మారాయి.. ప్రజల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది.. అధిక దిగుబడుల కోసం ఎరువుల సాగు చేశారు.. దీని ప్రభావం నెమ్మది గుర్తిస్తున్నారు. దీంతో సంప్రదాయకంగా ఉండే పెరటి సాగుకు ప్రాధాన్యమిస్తున్నారు. ఓ రైతుల పెరట్లో కూరగాయలు పండిస్తూ సాగుపై ఆసక్తి కలిగిస్తున్నాడు.

- కూరగాయలు, పూలమొక్కలు
- సేంద్రియ ఎరువులతో సంరక్షణ
- చలివేంద్రపాలెం రైతు శ్రీనివాసరెడ్డి

కంకిపాడు(పెనమలూరు): పెరటి సాగుపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. ఉన్న స్థలాన్ని వినియోగించుకుని ఇంటికి అవసరమైన కూరగాయలను సమకూర్చుకుంటున్నారు. ఆ కోవకే చెందుతారు చలివేంద్రపాలెం గ్రామానికి చెందిన రైతు గుంటక శ్రీనివాసరెడ్డి. పెరట్లో సెంటు స్థలంలో రకరకాల కూరగాయలు, పూలమొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నారు.

సేంద్రియ పద్ధతిలో పెంపకం

సేంద్రియ పద్ధతిని సాగు చేసిన కూరగాయల యొక్క విలువ తెలుసుకున్నారు శ్రీనివాసరెడ్డి రైతు. పెరట్లో ఈ విధానాన్ని అవలంబించి కూరగాయల మొక్కలు నాటారు. బెండ, గోరుచిక్కుడు, చామదుంప, మామూలు వంగ, గుత్తి వంగ, మిర్చి, ఆకుకూరల్లో తోటకూర, పాలకూర, తీగజాతికి చెందిన బీర, కాకర, చిక్కుడు నాటి మంచి ఫలితాలు పొందారు. టమోట, బంగాళదుంప బయటి మార్కెట్ నుంచి కొనుగోలు చేయటంతో ఇంటికి అవసరమైన కూరగాయలను సమకూర్చుకోగలుగుతున్నారు.

తెలుళ్ల నివారణకు..

కూరగాయ మొక్కలను ఆశించే పురుగు, తెగుళ్లను వేపనూనె, గమేషన్‌తో అదుపు చేయగలుగుతున్నారు. మొక్కలకు సేంద్రియ ఎరువుగా పశువుల ఎరువును వినియోగించి భూసారాన్ని కాపాడుకుంటున్నారు.

మరెన్నో మొక్కలు..

కాయగూరలతో పాటు నోరూరించే కేజీ జామ, నాందేడ్ ఎరుపు అరటికాయ, నారింజ మొక్కలతో పాటు అనేక రకాల పూలమొక్కలను శ్రీనివాసరెడ్డి తన పెరట్లో నాటారు. వీటిలో నూరువరాలు, గులాబీ, నందివర్ధనం వంటి మొక్కలు ఉన్నాయి. భార్య శైలజ సహకారంతో పూలమొక్కలను సంరక్షిస్తున్నారు.

మార్కెట్‌లో కొనడం ఇష్టం ఉండదు



బయటి మార్కెట్‌లో కూరగాయలు కొనటం, వాటిని వాడటం అంటే ఇష్టం ఉండదు. ఉన్న కొద్ది స్థలమైనా ఇంటి అవసరాలకు పూర్తిగా ఉపయోగపడాలి. నిరుపయోగంగా ఉంచితే ప్రయోజనం ఏముంది. అందుకే మూడేళ్లుగా కూరగాయల మొక్కలు నాటి సంరక్షిస్తున్నా. రోజూ ఏదో రకం కూరగాయలు, ఆకుకూరలు కోతకు ఉంటాయి. వాటినే ఇంటి అవసరాలకు వాడతాం.

–గుంటక శ్రీనివాసరెడ్డి, రైతు, చలివేంద్రపాలెం

'చెరకు'లో కొత్త వంగడాలు

కేసీపీ డీజీఎం రామమోహనరావు

మోపిదేవి(అవనిగడ్డ): చెరకు సాగులో కొత్త వంగడాలతో అధిక దిగుబడులు సాధించవచ్చునని కేసీపీ కేన్ డీజీఎం మండవ రామమోహనరావు పేర్కొన్నారు. మోపిదేవి ప్లాంట్‌లో లక్ష్మీపురం కేసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన చెరకు సాగును గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కేసీపీ పరిధిలో ఈ ఏడాది 900 ఎకరాల్లో సాగు చేపట్టగా మండల నుంచే అత్యధిక విస్తీర్ణం చేపట్టినట్లు చెప్పారు. వచ్చే ఏడాది 1,800 ఎకరాల్లో విస్తీర్ణంలో సాగు విస్తరించనున్నట్లు తెలిపారు. వీఆర్‌ఎం, వీఎంఆర్–8, కేసీపీ–9, ఐఆర్ఎం–3, 2008వి257, వీఎస్ఐ3102 రకాలు బాగా సాగు చేస్తున్నట్లు చెప్పారు. కొత్తరకం ఈ ప్రాంతానికి వీఎంఆర్–8 రకం మంచి దిగుబడులు ఇస్తున్నట్లు చెప్పారు. గత ఏడాదిలో 2016–17 సీజన్‌కు 1.41 లక్షలు టన్నుల గానుగ ఆడగా 8.12 శాతం రికవరీ అయినట్టు తెలిపారు. ఈ ఏడాది 2017–18లో 1.75 లక్షల టన్నులు గానుగ వచ్చే అవకాశం ఉందని, అందు 9 శాతం వరకు రికవరీ వస్తుందని అంచనాలు వేసినట్లు వివరించారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఎకరాకు 20 శాతం దిగుబడి పెరిగే అవకాశం ఉందని చెప్పారు. సరాసరిన ఎకరాకు 33 నుంచి 30 టన్నులు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాదిలో ఎకరాకు 50 టన్నులు దిగుబడి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ఆయన వెంట రోటరీక్లబ్ కార్యదర్శి రావి శాంతికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు, కారుమూరి తాతయ్య పాల్గొన్నారు..

స్పెషల్ ఇమ్యూనైజేషన్ డ్రైవ్

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో స్పెషల్ ఇమ్యూనైజేషన్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. స్పెషల్ ఇమ్యూనైజేషన్ డ్రైవ్ ఏర్పాట్లను గురించి ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమీక్షించారు. జనవరి 8, 11, 12 తేదీల్లో, ఫిబ్రవరి 15, 16, 19 తేదీల్లో, మార్చి 26, 27, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. తప్పనిసరిగా టీకాలు వేయించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యశాఖాధికారిణి పద్మజారాణి, డీఈఓలు రాజ్యలక్ష్మి, డాక్టర్ అమృత, ఎస్ఎంఓ డాక్టర్ మిషాహని, డాక్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ రాంప్రసాద్, ఎఎంఓ డాక్టర్ మధుసూధనప్రసాద్, మెప్మా అధికారిణి కె.రాణి పాల్గొన్నారు.

నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు

సాక్షి, అమరావతి: జిల్లాలో నాటుసారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. కృత్తివెన్ను మండలం చిన్నగొల్లపాలెంలో పెద్ద ఎత్తున సారా తయారీ చేస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి పది వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. బంటుమిల్లి మండలం పరిధిలో పలు చోట్ల దాడులు నవోదయం కార్యక్రమంలో భాగంగా సారా రహిత జిల్లాగా కృష్ణాను త్వరలో ప్రకటిస్తామని ఇన్‌చార్జి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.మనోహర్ తెలిపారు.

మెరుగుపడిన ప్రవీణ్ ఆరోగ్యం

ఏపీ భవన్ కమిషనర్ శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు చెప్పిన తల్లిదండ్రులు


ఆంధ్రా వైద్యశాలలో తల్లిదండ్రులతో ప్రవీణ్

అవనిగడ్డ: స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గత నెల 29న ఖోఖో ఆడుతూ తలకు గాయమై శస్త్రచికిత్స చేయించుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థి దామెర్ల రామ్ నవ్య ప్రవీణ్ కోలుకుంటున్నాడు. స్థానిక ఆరో వార్డుకు చెందిన మురళి, ద్రౌపతి కుమారుడు ప్రవీణ్ ఖోఖో ఆడుతూ తోటి విద్యార్థి మోకాలు తగలడంతో తలకు గాయమై ప్రమాదకర పరిస్థితికి చేరిన విషయం విదితమే. ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులకు వాట్సాప్ గ్రూపులో ప్రమాద విషయం తెలుసుకున్న ఢిల్లీలోని ఏపీ భవన్ కమిషనర్ డాక్టర్ అర్జా శ్రీకాంత్ వెంటనే స్పందించి శస్త్రచికిత్స చేయించిన విషయం తెలిసిందే. 24గంటల్లో బాలుడి తలకు శస్త్రచికిత్స చేయించేలా సాయపడిన శ్రీకాంత్ సేవలకు ప్రశంసలు వెల్లువెత్తాయి. ఓ పేద విద్యార్థి జీవితానికి వెలుగులు నింపారని పలువురు కొనియాడారు. శస్త్ర చికిత్స చేసేలా తోడ్పాటు నందించడంతో పాటు ప్రతిరోజూ విద్యార్థి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయుడు బచ్చు శివనాగేశ్వరరావు, ఆంధ్రా వైద్యశాల వైద్యులకు ఫోన్లు చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రవీణ్ ఆరోగ్యం కుదుట పడటంతో గురువారం డిశ్చార్జి చేస్తామని వైద్యులు చెప్పినట్లు తల్లిదండ్రులు చెప్పారు. శ్రీకాంత్ స్పందించి మా బిడ్డ జీవితం కాపాడారని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

లారీని ఢీకొట్టిన స్కూల్ బస్సు



చిన్నారులు బస్సు నుంచి దింపుతున్న స్థానికులు

కనుమూరు(పామర్రు): ఉయ్యూరుకు చెందిన శ్రీ విశ్వశాంతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టిన ఘటన పామర్రు మండలం కనుమూరులో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. ఉయ్యూరులోని విశ్వశాంతి స్కూల్‌లో కనుమూరు, ముళ్లపూడి, పెడసనగల్లు, వెల్లూరు తదితర గ్రామాలకు చెందిన చిన్నారులు చదువుతున్నారు. సాయంత్రం పాఠశాల నుంచి బయలుదేరిన బస్సు స్థానిక కనుమూరు వద్ద రోడ్డు దాటాల్సి ఉంది. డ్రైవర్ నిర్లక్ష్యంగా రోడ్డుని దాటుతుండగా ఎదురుగా వచ్చే లారీ బస్సుని ఢీ కొట్టింది. దీంతో బస్సు డ్రైవర్, ముందు సీటులోని ఓ చిన్నారి తీవ్రంగా గాయపడ్డారు. బస్సులోని ఐదుగురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. తీవ్రగాయాలైన వారిని ఓ ప్రవేటు వాహనంలో ఉయ్యూరు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంబాబు పేర్కొన్నారు.

కోతుల దాడి.. ఐదుగురికి గాయాలు


గాయాలను చూపుతున్న వెంకటేశ్వరరావు


గాయపడిన చిన్నారి సాయి

కంచికచర్ల(నందిగామ): స్థానిక వసంతకాలనీలో కోతులు దాడిచేయటంతో ఐదుగురు గాయపడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. కాలనీకి చెందిన చిమిరాల భార్గవి, ఎం.రామకృష్ణ, తోట కృష్ణ, పారేపల్లి వెంకటేశ్వరావు, చిన్నారి సాయిలతో పాటు మరో ఐదుగురికి కోతులు గాయపరిచాయి. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పంచాయతీ అధికారులు అనేక సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు.

వెంకటాచలపతికి సహస్ర కలశ అర్చన



పటమట(విజయవాడతూర్పు): వెంకటాచలపతిని దర్శించుకునేందుకు బుధవారం అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస వాసవిసేవా సమితి ఆధ్వర్యంలో పటమట రైతుబజారు రోడ్డులో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. సహస్ర నామాలవాడికి సహస్ర కలశార్చన నిర్వహించారు. భోగ శ్రీనివాస మూర్తితో పాటు శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్ప స్వామికి సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. హనుమంతుడి వాహనంపై రాత్రి 8 గంటలకు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారి అర్చన అనంతరం మూడు వేల మహా నైవేద్యాలను స్వామివారికి నివేదించారు. అర్చకుల వేదమంత్రాలు, కళాకారుల కోలాటం, గాయకుల సంకీర్తన గానం, మంగళవాయిద్యాల నడుమ ఊంజల్ సేవ నిర్వహించారు. త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి అనుగ్రహ భాషాణం, బాచుపల్లి సంతోష్ కుమార్ శర్మ ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జి.నాని, డి.శ్రీను, జి.ఎస్.ధర్, యు.గిరి, ఎం.కె.రావు పాల్గొన్నారు.

నిఘా నీడలో పెదగొట్టిపాడు

- కొనసాగుతున్న పోలీస్ పికెట్లు
- గ్రామంలో అర్బన్ ఎస్పీ విజయారావు పర్యటన


గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పికెట్


గ్రామంలో పర్యటిస్తున్న అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయారావు

పెదగొట్టిపాడు (ప్రత్తిపాడు):

గుంటూరు జిల్లా పెగొట్టిపాడులో ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. గత రెండు రోజులుగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులతో ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్, అర్బన్ ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిరంతరం స్థానిక పోలీసులను అప్రమత్తం చేస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుండటంతో గ్రామంలో పరిస్థితులు సర్దుకుంటున్నాయి. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పహారా కాస్తున్నారు. పరిస్థితులు పూర్తిగా సద్దుమణిగే వరకూ గ్రామంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. యథావిధిగా మూడు ప్రాంతాల్లో పికెట్లు, మూవింగ్ టీంలు, చెక్‌పోస్టుల తనిఖీలు కొనసాగుతున్నాయి.

అర్బన్ ఎస్పీ పర్యటన

జిల్లా అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయారావు బుధవారం సాయంత్రం పెదగొట్టిపాడులో పర్యటించారు. ప్రధాన రహదారితో పాటు దళితవాడలో కాలినడకన తిరుగుతూ పరిస్థితులను పరిశీలించారు. పోలీసు అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దళితవాడకు చెందిన కొందరు విద్యార్థులు పాఠశాలలో తమను ఇబ్బందులు పెడుతున్నారని ఎస్పీకి చెప్పారు. పాఠశాలకు వెళ్లి విచారణ చేయాలని తహసీల్దార్ బీజీఎస్ ప్రసాదరావును ఆయన ఆదేశాలు జారీ చేశారు.

ఆగిన ధాన్యం చెల్లింపులు

సాక్షి, మచిలీపట్నం: జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతులకు ఆరు రోజులుగా చెల్లింపులు నిలిపివేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులకు సంబంధించిన పొలం ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా లేవన్న కారణంతోనే ఈ చెల్లింపులు ఆగినట్లు సమాచారం. ఈ మేరకు జేసీ విజయకృష్ణన్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా ధాన్యం నింపేందుకు అవసరమైన సంచులను సైతం ఇవ్వకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి కేంద్రం స్వీకరించకపోవడంతో కొంతమంది అక్కడే పడిగాపులు కాస్తున్నారు. తాము వ్యయప్రయాసలకోర్చి తీసుకువస్తే ఒక్కసారిగా చెల్లింపులు ఆపివేయడం ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంటసాగుకు తాము చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు జిల్లావ్యాప్తంగా ఆరు రోజులుగా రూ.70 కోట్ల మేర చెల్లింపులు నిలిపివేసినట్లు తెలిసింది.

రోడ్డు భద్రత నియమాలు పాటించండి


మాట్లాడుతున్న జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మీరాప్రసాద్

కోనేరు సెంటర్ (మచిలీపట్నం): వాహనచోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఈ మీరాప్రసాద్ అన్నారు. బుధవారం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ కల్యాణమండపంలో వాహనచోదకులు, ఆటోడ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ఆటోవాలాలు అతివేగానికి కళ్లెం వేయాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని కోరారు. గుడివాడ ఆర్టీవో ఆర్.సురేష్ మాట్లాడుతూ నియమాలు ఉల్లంఘించి ప్రమాదాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బందరు ట్రాఫిక్ డీఎస్పీ సీహెచ్ వెంకటేశ్వర్లు ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. మచిలీపట్నం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సీతాపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు ఎస్.వెంకటేశ్వరరావు, ఎండీ మస్తాన్‌ఖాన్, ఆటోడ్రైవర్లు, వాహనచోదకులు పాల్గొన్నారు.

'ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసుల విజయాలు'

కోనేరు సెంటర్ (మచిలీపట్నం): ప్రజల భాగస్వామ్యంతో పోలీసుశాఖ అనేక కార్యక్రమాలు విజయవంతం చేస్తోందని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సమాజంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వాటికి అనుగుణంగా ప్రజల దృక్పథంలో మార్పులు రావాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే రహదారి భద్రత ప్రమాణాలను విస్తరించగలిగామని ఆయన వివరించారు. సంప్రదాయం ముసుగులో కోడిపందేలు, పేకాటను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో జూదాలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత స్టేషన్లకు అందించాలని ఆయన సూచించారు.

ఉల్లి ధరతో కన్నీరు

- అనూహ్యంగా పెరిగిన ధరలు
- కిలో రూ.50 పైనే



నూజివీడు: భారీగా పెరిగిన ఉల్లి ధరలు ప్రజలకు కన్నీరు తెప్పిస్తోంది. రైతుబజారులోనే ఉల్లి ధర కిలో రూ.38 ఉండగా, బహిరంగ మార్కెట్‌లో పచ్చిఉల్లి కిలో రూ.45, బాగా ఆరిన ఉల్లిపాయను కిలో రూ.50 విక్రయిస్తున్నారు. ఇంత ధర పెట్టి కొనాలంటే పేదలు, మధ్యతరగతి ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. సెప్టెంబరు వరకూ ఉల్లిధర స్థిరంగా ఉండగా, అక్టోబర్ నుంచి అనూహ్యంగా పెరిగింది. రైతుబజారులోనే ధర రూ.38 ఉండటంతో దుకాణాల వారు నాణ్యమైన ఉల్లిపాయలు విక్రయించడం లేదు. దీంతో వీటిని కొనడం ఇష్టంలేక ఎంత రేటైనా ప్రైవేటు కూరగాయల దుకాణాల్లో కొంటున్నారు.

ప్రభుత్వ చర్యలేవి?

గతంలో ఉల్లిపాయ ధరలు పెరిగినప్పుడు ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి ఉల్లిపాయలను కొనుగోలు చేసి రైతుబజారుల్లో కౌంటర్లు ఏర్పాటుచేసి కిలో రూ.20 విక్రయించేది. 2015, 2016 సంవత్సరాల్లో ఈ విధంగానే విక్రయించారు. దీంతో ప్రజలు రైతుబజార్లకు వెళ్లి కొనుక్కునేవారు. ఇలా చేయడంతో నెలరోజుల్లోపే ఉల్లిపాయల ధర దిగివచ్చింది.

వీనులవిందుగా త్యాగరాజ కీర్తనలు



కె.శ్రీకరి, సాయికీర్తన, ఎం.ప్రణతి సంకీర్తనాగానం

విజయవాడ కల్చరల్: గిరిరాజ సుతాతనయ, రామ నీ సమానమెవరు, నీదయరాదా.. తదితర సంప్రదాయ త్యాగరాజ కృతులు రాగాలై ప్రవహించగా, చిన్నారులు సంగీత అలలై ప్రతిధ్వనించారు. సంగీత సన్మండలి, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న త్యాగరాజస్వామి ఆరాధనా సంగీతోత్సవాలు బుధవారం మూడో రోజుకు చేరాయి. బి.సాయి కీర్తన, కె.శ్రీకరి, ఎం.ప్రణతి గాత్ర సంగీతంతో ప్రారంభమయ్యాయి. సాత్విక ముడుంబై లక్ష్మి, పారపల్లి రమాభగవాన్, కల్లూరి శ్రీనివాస్, బుర్రా నీలకంఠశాస్త్రి, చారుమతి పల్లవి, దర్భా మృధురవళి అలరించారు. వీణపై దర్గేశ నందిని, ఎస్.సుజాత, జీవీఆర్ సంగీత కళాశాల విద్యార్థులు స్వర నీరాజనాలు అందించారు. పలువురు కళాకారులు వాద్య సహకారం అందించారు. కార్యక్రమాలను సంగీత సన్మండలి సభ్యురాలు మోదుమూడి అంజనా సుధాకర్ నిర్వహించారు. సంగీత విద్వాంసులు అన్నవరపు రామస్వామి, పెమ్మరాజు సూర్యారావు, గండూరి రమాసత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు : ఉదయం 9 గంటలకు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభమవుతాయి. భవ్యశ్రీ గీతిక, శ్రీహంసిని, కుందుర్తి మాధవి, లంక తేజస్వి తదితరులు పాల్గొంటారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.
– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.
– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



రైతు బతుకుల్లో... పాలు పొంగిస్తా!





మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్నా.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి